ప్రజాశక్తి
శనివారం 8 మార్చి 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు

స్వతంత్రతను మించి వేధింపులు

- అన్ని రంగాల్లో రాణిస్తున్నా ఆగని దాడులు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా ఇప్పటికీ వివిధ రూపాల్లో వివక్ష, వేధింపులను ఎదుర్కొంటున్నారు. సమాజంలో అట్టడుగున వర్గాల్లో ఉండే మహిళలకు సమానత్వం అనేది ఎండమావిగా మారింది. విద్య, వైద్య, రాజకీయ, సినీ, క్రీడా రంగాల్లో రాణిస్తున్నా స్వతంత్రంగా రాణించే వారి శాతం చాలా తక్కువగానే ఉంటోంది. అక్షరాస్యతలో ప్రతి ఏటా మహిళల సంఖ్య పెరుగుతున్నా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితులు లేవు. పురుషాధిక్య సమాజంలో ఇప్పటికీ భర్త, తండ్రి, ఇతర కుటుంబ పెద్దల ఆంక్షల నడుమ మహిళలు పూర్తి స్వేచ్ఛా, సాతంత్ర్యంను పొందలేకపోతున్నారు. వివిధ రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధిస్తున్నా ఇప్పటికీ చిన్నారులు, పసికందుల మీద అత్యాచారాలు కొనసాగుతున్నాయి. నిర్భయ, ఫోక్సో వంటి ఎన్ని చట్టాలు వచ్చినా లైంగిక దాడులు ఆగడం లేదు. సాంకేతికంగా అభివృద్ధి సాధించినా అదే సాంకేతికత మహిళలకు శాపంగా మారింది. సోషల్ మీడియా వేదికగా మహిళలపై

వేధింపులు, బ్లాక్ మెయిల్ చేస్తున్న ఘటనలు పలువురు ప్రాణాలను బలిగొంటున్నాయి.

గుంటూరు జిల్లాలో 2023లో మహిళలపై దాడులకు సంబంధించి 1368 కేసులు నమోదు కాగా 2024లో 1040 కేసులు నమోదయ్యాయి. 2023లో 99 మందిపై అత్యాచారం జరగ్గా 2024లో 78 మందిపై అత్యాచారం జరిగినట్టు కేసులు నమోదయ్యాయి. మైనర్లపై లైగింగ దాడులకు సంబంధించి 2023లో 154 ఫోక్సో కేసులు నమోదు కాగా 2024లో 147 నమోదయ్యాయి. మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నా ఇప్పటికీ వివక్ష కొనసాగుతోంది. శ్రమ దోపిడీ అధికంగా ఉంటోంది. కుటుంబ అవసరాల కోసం కాయకష్టం చేయక తప్పని పరిస్థితి మహిళలకు ఎదురవుతోంది. విద్యా, ఉద్యోగ

2లో

సంబరం కాదు.. స్ఫూర్తి కావాలి..

ఐద్వా నాయకులు, బహుముఖ రంగాల్లోని మహిళా ప్రముఖుల అభిప్రాయాలు

8 లో

పెదకాకానిలో సిపిఎం ప్రజాచైతన్య యాత్ర

ఇళ్ల పట్టాలు, రోడ్లు, డ్రెయినేజీ సమస్యలు చెప్పిన స్థానికులు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని సుందరయ్య కాలని, స్వర్ణపురి కాలని, ఎన్‌టిఆర్ కాలని, ఎస్‌టి కాలనీల్లోని ప్రభుత్వ భూముల్లో దీర్ఘకాలికంగా నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సుందరయ్య కాలనీలో ప్రజాచైతన్య యాత్రను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సుందరయ్య కాలనీలో పట్టాల మంజూరుతోపాటు అంతర్గత రహదారులు వేయాలని, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పర్చాలని, అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. రామారావు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల పట్టాలిస్తామని ఎన్నికలకు ముందు కూటమి హామీనిచ్చిందని, గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తామని చెప్పిందని, ఈ హామీని సత్వరమే అమలు చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి ఎన్.శివాజి మాట్లాడుతూ సుందరయ్య కాలనీలో అభ్యంతరం లేని స్థలాలకు పట్టాలు ఇస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసిందని, ఇళ్ల పట్టాలను సైతం సిద్ధం చేసినా ఇంకా ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. అధికారులు స్పందించి పట్టాలివ్వాలని, కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాంబయ్య, నాగేశ్వరరావు, తస్లీం, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

సుందరయ్య కాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న పాశం రామారావు

ఈ నెలాఖరు వరకు సాగు అవసరాలకు ప్రాధాన్యం

- నీటి దుర్వినియోగానికి అవకాశం ఉన్నచోట పోలీసులు
- వారాబందీ అమలుపై సమీక్షలో పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నాగార్జున సాగర్ నీటిని వారాబందీ ప్రాతిపదికన సరఫరా చేస్తున్న అంశంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. రబీ సాగుకు, చెరువులకు, నీటి సరఫరాపై నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఎస్పీ కె.శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ శుక్రవారం సమీక్షించారు. ప్రాజెక్టు నీటిలో మన రాష్ట్ర వాటాను వృథా చేయకుండా కాల్వలపై ఆధారపడి సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు అందించాలన్నారు. నీటి చౌర్యానికి పాల్పడుతూ చివరి ఆయకట్టు రైతులకు నీరు అందకుండా చేసేవారికి వాస్తవ పరిస్థితిని వివరించాలన్నారు. నీటిని దుర్వినియోగం చేసే అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీసు బలగాలను మోహరించాలని, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, సాగర్ ప్రాజెక్టు అధికారులు సమన్వయం చేసుకుని నీటిని రైతులందరు న్యాయబద్ధంగా

2లో

కొనుగోలు కేంద్రంలో పొగాకు రైతులతో మాట్లాడుతున్న వై.రాధాకృష్ణ

పొగాకుకు గతేడాది ఉన్న ధరేది?

పొగాకు బోర్డు జోక్యం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

పంటలకు మద్దతు ధరల కోసం 10న గుంటూరులో ధర్నా

పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కౌలురైతు సంఘం

ప్రజాశక్తి - సత్తెనపల్లి

అన్ని రకాల గ్రేడ్ల పొగాకును కొనుగోలు చేయాలని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వెన్నాదేవిలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సంఘం రాష్ట్ర నాయకులు టి.హనుమంతరావుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతేడాది అన్ని రకాల పొగాకును క్వింటాళ్ రూ.15 వేలకు తగ్గకుండా కొనడంతో

2లో

ధర పతనంలో ఇప్పుడు పసుపు వంతు

క్వింటాళ్ రూ.10 వేల లోపే

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో పసుపు ధరలు శుక్రవారం క్వింటాళ్ రూ.10 వేలలోపే పలికాయి. గత ఆరు నెలల్లో ఇదే కనిష్ట ధర కావడంతో అమ్మకాలు కూడా 171 క్వింటాళ్లే జరిగాయి. 6 నెలల క్రితం రూ.16 వేల ధర ఉండగా అవి క్రమంగా తగ్గుతూ రూ.9 వేలకు శుక్రవారం కనిష్ట ధర రూ.8 వేలు, గరిష్ట ధర రూ.9,800, సగటు ధరలు రూ.9,400కు పడిపోయాయి. విదేశాలకు ఎగుమతుల్లేకపోవడమే ధరల తగ్గుదలకు కారణమని వ్యాపారులంటున్నారు. గతంలో బంగ్లాదేశ్‌కు రోజుకు కనీసం ఒక్క లారీ సరుకైనా దుగ్గిరాల యార్డు నుండి ఎగుమతి అయ్యేది. దీంతోపాటు అరబ్ దేశాలకు సైతం ఎగుమతులు నిలిచాయి.

రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.22 (శనివారం - సాయంత్రం)

సహర్ : 5.04 (ఆదివారం - ఉదయం)

బ్రహ్మయ్య హత్య కేసులో నిందితులను అరెస్టు చేయండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజా ఉద్యమ కారుడు నాదెండ్ల బ్రహ్మయ్యను హత్య చేసి ఏడాది దాటినా ఇంత వరకు నిందితులను అరెస్టు చేయకపోవడం దారుణమని, పోలీసు అధికారులు కేసు నిష్పక్షపాతంగా వ్యవహిరించి నిందితులను అరెస్టు చేయాలని పలు దళిత బహుజన, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నాదెండ్ల బ్రహ్మయ్య ప్రధమ వర్ధంతి సభను బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ సాదు మాలాద్రి అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ భవనంలో శుక్రవారం నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ నాదెండ్ల బ్రహ్మయ్యను అగ్రకుల హంతక ముఠా హత్య చేసిందన్నారు. ఎస్సి,ఎస్టి అత్యాచార నిరోధక చట్టం క్రింద బ్రహ్మయ్య కుటుంబానికి మరణ భృతిని వెంటనే విడుదల చేయాలని, మృతుని కుమార్తెకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యరకమంలో నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్, ఎన్.జె విద్యాసాగర్, పి.శ్రీరాములు, వి.నరసింహారావు, కె.వినయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలి : కమిషనర్

ప్రజాశక్తి-మంగళగిరి :మంగళగిరి తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలోని వర్తక, వ్యాపార, వాణిజ్య సంస్థల యాజమానులు, ప్రతినిధులతో 'నిషేధిత ప్లాస్టిక్' వాడకంపై నిషేధం అమలుపై అవగాహన కలిగించుటకు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోకమిషనర్ ఎస్.అలీమ్‌బాష సమావేశం నిర్వహించారు. నగరంలో 120 మైక్రాన్ ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ పేపర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాటిల్స్ విక్రయించడం, వినియోగించడం నిషేధమన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

సాంకేతికత కొత్త అవకాశాలు అందిస్తోంది

ప్రజాశక్తి-గుంటూరు : సాంకేతికత, సుస్థిరత పరంగా మేనేజ్‌మెంట్ విభాగం రూపాంతరం చెందుతూ పరిశ్రమలకు, వ్యాపారాలకు, సమాజానికి కొత్త అవకాశాలు అందిస్తోందని ల్లాయిడ్ హెల్త్‌కేర్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ప్రెసిడెంట్ మహేష్ కవథేకర్ అన్నారు. ఈ మార్పులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా విద్యార్థులు మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని అన్నారు.వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ల్లాయిడ్ హెల్త్‌కేర్ ఆర్థిక సౌజన్యంతో 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నావిగేటింగ్ ద ఫ్యూచర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విత్ టెక్నాలజీ అండ్ స్రస్టైనబిలిటీ' అనే అంశంపై రెండ్రోజులపాటు బ్లెండెడ్ మోడ్‌లో నిర్వహించే అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మహేష్ కవథేకర్ మాట్లాడుతూ ఆటోమేషన్, ఏఐ, డేటా ఎనలిటిక్స్ ద్వారా వ్యాపార నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుందన్నారు. నిర్ణయాలు వేగంగా, కచ్చితంగా తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా అనలిటిక్స్ ద్వారా పరిశ్రమలు పూర్తిగా డిజిటల్ పరివర్తన చెందుతాయని, ప్రొడక్షన్, లాజిస్టిక్స్‌లో ఖర్చులు తగ్గుతాయన్నారు. టెక్నాలజీ ఆధారిత మేనేజ్‌మెంట్ వల్ల స్మార్ట్ సిటీల అభివద్ధి వేగవంతమవుతుందన్నారు.జోద్‌పూర్ ఐఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రిష్ణ కుమార్ బలరామన్ మాట్లాడుతూ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఆటోమేషన్, డేటా ఆధారిత వ్యూహాల రూపకల్పన వల్ల మార్కెటింగ్, ప్రొడక్షన్, వినియోగదారుల విశ్లేషణ మరింత మెరుగవుతుందన్నారు. కార్యక్రమంలో అనంతపురం జేఎన్‌టీయూ ప్రొఫెసర్ టీ.నారాయణరెడ్డి, పటియాలలోని థాపర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలీజీ ప్రొఫెసర్ రవికిరణ్, గుంటూరు డివిజన్ ఐటీసీ- హెచ్ఆర్ జనరల్ మేనేజర్ దెబాసిష్ హైత్, నాగ్‌పూర్‌లోని ఐఐఎం ప్రొఫెసర్ స్వామి పెరుమాండ్ల, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ పాల్గొన్నారు.

సికే కన్వెన్షన్ హాలులో నేడు సునీత మ్యూజిక్ షో

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సంగీతం అంటే ఇష్టపడే వారిని కలవటం ఒక గొప్ప అదష్టంగా భావిస్తున్నానని ప్రముఖ సింగర్ సునీత అన్నారు. బి.ఎస్.పి గోల్డ్ అండ్ డైమండ్స్ సమర్పణలో కాత్యా అండ్ కశ్విక్ ఎంటర్టైన్మెంట్స్ అండ్ అనూప్ ఈవెంట్స్ వారి సునీత ఉపదష్ట లైవ్ మ్యూజిక్ కన్సర్ట్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన శనివారం రాత్రి సీకే కన్వెన్షన్ హాలులో మ్యూజిక్ షో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి వివరాలను ఆమె కన్వెన్షన్ హాలులో శుక్రవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో వివరించారు. శనివారం సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 11:00 వరకు షో జరుగుతుందని చెప్పారు. మంచి పాటలు విని జ్ఞాపకాలను గుండెల్లో పదిలపరచుకొని వెళ్లాలని తెలిపారు. మహిళా దినోత్సవం పై స్పందిస్తూ ప్రతిరోజు మహిళా దినోత్సవమేనని అన్నారు. మహిళలు లేకపోతే రోజు గడవడం కష్టమని తెలిపారు. భౌతికంగా వేరైనా అందరూ ఒకటేనని అన్నారు. ఈ ప్రాంతానికి వచ్చిన సమయంలో చిన్నప్పుడు విజయవాడ గుంటూరులో సంగీతం నేర్చుకున్న నాటి తాలూకు జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని అన్నారు. ఆరోజులతో పోల్చుకుంటే నేడు ఈ ప్రాంతం ఎంతగానో అభివద్ధి చెందిందని తెలిపారు. బి.ఎస్.పి గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధి పొన్నూరు రామ్ కుమార్ మాట్లాడుతూ 9వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు మ్యూజిక్ షో ప్రారంభమవుతుందని 11 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరి శ్రీరామ్, డి జయ నరసింహారావు, ప్రజాపతి దీపక్, గుడవల్లి జయప్రకాష్, జాత్యా అండ్ కాశ్విక్ ఎంటర్టైన్మెంట్స్ ప్రతినిధి భోగినేని కాశీ రావు, అనూప్ ఈవెంట్స్ ప్రతినిధి మెండు అనూప్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పొగాకుకు గతేడాది ఉన్న ధరేది?

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది ఎక్కువ మంది సాగు చేశారని, 88 తాళ్లూరుకు చెందిన అప్పారావు రెండెకరాల్లో సాగు చేయగా 9.5 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, ఇందులో 1.25 క్వింటాళ్లను పచ్చ ఆకు ఉందంటూ తిరస్కరించారని, 8.25 క్వింటాళ్లను సగటున రూ.12,172కు మాత్రమే కొన్నారని తెలిపారు. తిరస్కరించిన పొగాకును గ్రేడ్ చేయిస్తే రైతులకు ఆ ఖర్చులైనా రావని, తగ్గించి అయినా కొనుగోలు చేయాలని రైతు కోరినా బయ్యర్, సూపర్‌వైజర్లు పట్టించుకోలేదని వివరించారు. గతేడాది పొగాకు రైతులకు పొగాకు షెడ్డు వేసుకోడానికి రూ.28 వేల వరకు సబ్సిడీ ఇచ్చేవారని, పొగాకు చెక్కులు తొక్కేందుకు చక్కపెట్టకు కూడా సబ్సిడీ ఇచ్చే వారని, ఇప్పుడు షెడ్డుకు రూ.10 వేలు ఇస్తున్నారని, వాటినీ కంపెనీవారు ఎప్పుడు ఇస్తారో తెలియడం లేదని అన్నారు. నల్లబర్లి పొగాకు క్వింటాళ్ రూ.6 వేలకే కొంటున్నారని, కింటాళ్ సాగుకు రూ.10 వేల ఖర్చవుతుంటే రైతులకు ఎలా గిట్టుబాటువుతుందని ప్రశ్నించారు. పొగాకు బోర్డు జోక్యం చేసుకొని ధర పడిపోకుండా కొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మిర్చిరైతుల పరిస్థితి కూడా ఇంతే ఉందని, ఈ నేపథ్యంలో ఈ నెల 10న గుంటూరులోని వ్యవసాయ శాఖ కమిషనరేట్ వద్ద జరిగే ధర్నాకు రైతులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

స్వతంత్రతను మించి వేధింపులు

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాల్లో పురుషుల కంటే మహిళలు వేగంగా దూసుకుపోతున్నా మార్పు పూర్తిగా రావడం లేదు. విద్యాభ్యాసంలో పురుషుల కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నా ఉన్నత రంగాలకు వెళ్లాలంటే ఎక్కువమందికి మళ్లీ పురుషుల సహకారం అనివార్యంగా మారుతోంది. కుటుంబాల్లో ఉన్న ఆర్థిక, సామాజిక పరిస్థితులతో పాటు సాంఘీక అంశాలు కూడా ఇందుకు ప్రతిబంధకంగా మారుతున్నాయి.

విద్యాభ్యాసం నుంచి డ్రాప్ అవుట్స్‌లో బాలికలే ఎక్కువగా ఉంటున్నారు. శ్రామిక మహిళలకు శ్రమ దోపిడీ తప్పడంలేదు. ఎక్కువ పనిచేయించుకుని తక్కువ వేతనాలు ఇచ్చే పరిస్థితి ఉన్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ వివిధరంగాల్లో శ్రామిక మహిళలు కాయకష్టం చేసి కుటుంబాలను పోషిస్తున్నారు. భవననిర్మాణ రంగంతోపాటు వ్యవసాయ కార్మికులుగా కూడా రోజుకు కనీసం 10 గంటల పాటు కాయకష్టం చేస్తున్నారు. చదువుకున్న మహిళలు కూడా సెక్యూరిటీ గార్డులుగా గంటల తరబడి నిలబడి అనారోగ్యంకు గురవుతున్నారు. మాల్స్, దుకాణాలు,వ్యాపార సంస్థలలో రోజుకు సగటున 8 గంటలు నిలబడి పనిచేయడంతో ఎక్కువ మంది తక్కువకాలంలో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కార్పొరేట్ సంస్థల్లో పూర్తి ఎసిలో పనిచేస్తున్నట్టు కన్పిస్తున్నా గంటల తరబడి నిలబడి పనిచేయాల్సి ఉంటోంది. బిల్లింగ్ కౌంటర్లు, సేల్స్‌రంగంలోకూడా ఇదే పరిస్థితి కన్పిస్తుంది. కార్పొరేట్ విద్యా,వైద్య సంస్థల్లో కూడా ఎక్కువ సేపు నిలబడి పనిచేయాల్సిన పరిస్థితులు కన్పిస్తున్నాయి.

ఉపాధ్యాయ రంగంలోకూడా రోజుకు ఐదారు క్లాసులు చెప్పాల్సిన పరిస్థితులు మహిళలకు అత్యంత ఇబ్బందికరంగా మారుతున్నాయి. మునిసిపాలిటీలు, పంచాయతీల్లో శానిటరీ వర్కర్లుగా మహిళలు ఇతోధికమైన సేవలు అందిస్తున్నారు. ఎవ్వరూ చేయలేని పనులను శానిటరీ వర్కర్లు ఎక్కువగా చేస్తున్నారు. వీరికి ఇచ్చేవేతనాలు చాలా తక్కువ. అంతేగాకుండా వీరికి తరచూ ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నారు. చెత్తా చెదారం సేకరణలో వీరికి ఎదురవుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. వైద్యరంగంలో నర్సులు, ఆయాలు కూడా పనుల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళలకు తరచూ బదిలీలు, వేధింపులు ఎక్కువగా కన్పిస్తున్నాయి. పభుత్వ, ప్రైవేటు కార్యాలయాలో లైంగిక వేధింపులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. పోలీసు శాఖలో పనిచేసే కానిస్టేబుల్స్‌కు కూడా వివక్ష, వేధింపులు తప్పడంలేదు. చాలా మందికి ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల వేధింపులను ఎక్కువ మంది బైటికి చెప్పుకోలేక పోతున్నారు. ప్రధానంగా ఫ్యాక్టరీలు, కార్ఖానాల్లో పనిచేసే మహిళలకు భద్రత కొరవడింది. భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు ఎక్కువ రోజులు మండుటెండల్లోనే పనిచేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మహిళలకు పని ప్రదేశాల భద్రత, బహిరంగ ప్రదేశాలలో మహిళల భద్రత పోలీసు యంత్రాంగానికి పెద్ద సవాలుగా నిలుస్తోంది. పని ప్రదేశంలో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి యాజమాన్యాలు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.సోషల్ మీడియా దుర్వినియోగంపై కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఈ నెలాఖరు వరకు సాగు అవసరాలకు ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకునేలా చూడాలని చెప్పారు. మార్చి నెలాఖరు వరకూ రైతులకు నీరు అందించడమే మొదటి ప్రాధాన్యతని, ఏప్రిల్‌లో తాగునీటి వినియోగం కోసం ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. ప్రస్తుతం 40 శాతం లోపు నీరున్న చెరువులను నింపేందుకే ప్రాజెక్టు నీటిని వినియోగించాలన్నారు. ఇప్పటికే నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న బొల్లాపల్లి మండలం వాసులకు నీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డిఆర్వో మురళి, నాగార్జున సాగర్ ప్రాజెక్టు చైర్మన్ కాంతారావు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎస్ఇ కృష్ణమోహన్, జిల్లా వ్యవసాయ అధికారి మురళి, ఆర్డీఓ కె.మధులత, జిల్లా ఉద్యాన శాఖాధికారి రమణారెడ్డి పాల్గొన్నారు.

దళిత సాహిత్యంలో దిట్ట మధురకవి నూతక్కి

ప్రజాశక్తి - తెనాలి : మధుర కవి నూతక్కి అబ్రహాం 102వ జయంతి వేడుకలు రూరల్ గ్రామం కొలకలూరు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మెమోరియల్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం రాత్రి నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆది జాంభవ దళిత ఉద్యోగుల సేవాసమితి (డెస్క్) ఆధ్వర్యంలో డాక్టర్ పి జోసఫ్ రత్నాకర్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా విశ్రాంత తెలుగు అధ్యాపకులు డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. తొలుత అబ్రహాం చిత్రపటానికి కుటుంబ సభ్యులతో కలిసి డెస్క్ బందం నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అబ్రహాం రచనలు దళిత చైతన్యంపై అత్యంత ప్రభావం చూపాయన్నారు. జాషువా కవితా పటిమకు వారసులుగా అబ్రహాం నిలిచారని, సాహిత్యంలో ఆయన చేసిన కషికి జాతీయస్థాయిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పురస్కారాన్ని దక్కించుకున్నారని కొనియాడారు. డాక్టర్ రత్నాకర్, ఎస్ శరత్ వెంకయ్య, మాజీ సర్పంచ్ వల్లూరి వరప్రసాదరావు, బి వి ఆర్ ప్రసాద్ అబ్రహాంతో తనకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారిని, అతిధులను డెస్క్ బందం సత్కరించింది. కార్యక్రమంలో డెస్క్ బందం యడ్లపల్లి రవి కిరణ్, ఎం గురుదేవ్, ఎస్ మురళీధర్, పి.యోహాను, కె.పాపారావు, వి జాన్ బాబు పాల్గొన్నారు.

స్కూల్ పూర్వ విద్యార్థి, ఎమ్మెల్యే నసీర్‌ను సత్కరిస్తున్న కృష్ణప్రసాద్, రాయపాటి శ్రీనివాస్

ఘనంగా కెఎల్‌పి స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల 40వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ కె.బసవపున్నయ్య మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో నిలవటం గర్వకారణంగా ఉందన్నారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ఈ పాఠశాలకు తాను పూర్వ విద్యార్థిని అని, ఎంతో దూరం నుండి ప్రతి రోజూ ఇక్కడికి వచ్చి చదువుకునే వాడినని చెప్పారు. విలువలతో కూడిన విద్య, కష్టపడే తత్వం ఇక్కడ నేర్చుకున్నానని అన్నారు.రాబోయే కాలంలో ఈ పాఠశాల మరింత అభివృద్ధి చెందాలన్నారు. డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ రోజురోజుకూ జాతీయ స్థాయిలో ఈ పాఠశాల పేరుతెచ్చుకోవటం అభినందనీయమన్నారు. పాఠశాల సెక్రెటరీ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 130 మంది విద్యార్థులు, 8 మంది ఉపాధ్యాయులతో ప్రారంభమైన ఈపాఠశాల అప్పటి నుండి నేటి వరకూ సాధించిన విజయాలు, అభివృద్ధి నివేదికను వివరించారు. సైకాలజిస్ట్ డాక్టర్ రమ్య ఐవటూరి మాట్లాడుతూ యాక్టివిటీస్‌తో కూడిన విద్యను అందించటం అభినందనీయమని, ఈ విధంగా చదివితే మానసిక వికాసం, నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, ఏఓ వెంకట్రావ్ ప్రసంగించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ట్యూషన్ పాయింట్ ప్రారంభం

ప్రజాశక్తి-పెదనందిపాడు: పాలపర్రులో శ్రీ నారసింహ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు జంపని రఘురామ్ సహకారంతో డి.రమేష్‌బాబు, జె.రామారావు పర్యవేక్షణలో స్థానిక సిపిఎం కార్యాలయంలో మైత్రి ట్యూషన్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. 1 నుండి 10 వ తరగతి విద్యార్థులకు స్కూలు సిలబస్‌తో పాటు, పోటీ పరీక్షలకు, స్కాలర్‌షిప్ పరీక్షలకు కూడా ఇక్కడ శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వేలం ప్రకటన

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION) :: GUNTUR
E.P.No. 206 / 2019 IN O.S.No. 454 / 2018

Between:
Atmakuri Mallikarjuna Rao ...D.Hr
And
Cheemakurthi Mallikarjuna Rao & Others ...J.Dr's

పైనెంబరు ఇ.పి.లో ఇస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్స్ తాలూక ఆస్తిని వేలంవేయుటకు శ్రీ కోర్టు వారు **ది.27-03-2025**వ తేదికి వాయిదావేసినారు. కావున వేలం పాటలో పాల్గొన దలచినవారు వాయిదారోజున **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాట పాడుకొన వచ్చును. కోర్టు వారి షరతులకులోబడి వేలంపాట జరుగును.

Schedule:The Scheduled mentioned property situated in Guntur Dist., Guntur Sub.Dt., Guntur Municipal Corporation Area, Guntur City Cppalmanchu vari street, Chowtra, Municipal Old Ward No.12, Block No.3, Town Survey No's 325, 327, Municipal Assessment No's. 13769, 29523, New Assessment No's. 96936, D.No.21-14-13, 21-14-17, an extent of 145sq.yds. or 121.23sq.Mts. site in it constructed old mans preased house (Tiled House), and in it electricity service connection No.03125 bounded by **East:** Municipal Corporation Road, 26ft., **South:** Konagalla Lakshmi Narasamma Property, 45.3ft., **West:** Municipal Galli Bazar, 25.3ft., **North:** Property of Chimakurthy Naga Leelavathi, 52ft.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

డి.హెచ్.ఆర్. విలువ : రూ.20,00,000/-
అమీనా విలువ: రూ.30,00,000/-
వేలం వాయిదా ది.27-03-2025
ఫర్ధర్ హియరింగ్ ది.03-04-2025
ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.

సి. నరేంద్రబాబు, డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్
బృందావన్ గార్డెన్స్, గుంటూరు .సెల్: 9246485115

24, 25 తేదీల్లో బ్యాంకుల సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు

బ్యాంకు ఉద్యోగ సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు శుక్రవారం చంద్రమౌళి నగర్, కెనరా బ్యాంక్ వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. యుఎఫ్‌బియు జిల్లా కన్వీనర్ బాషా మాట్లాడుతూ ఈనెల 24, 25 తేదీల్లో జరిగే 48 గంటల సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్‌బిఐ నాయకులు పరేంద్ర మాట్లాడుతూ వెంటనే బ్యాంకుల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, 5 రోజుల పని దినాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఐబిఒసి, యుబిఐ నాయకులు రాంబాబు మాట్లాడుతూ యాజమాన్యాలు, ఉద్యోగులు చర్చల్లో ప్రభుత్వాలు జోక్యంతో ఉద్యోగుల ప్రయోజనాలను దెబ్బతీసే ప్రయత్నాలను విరమించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పి.కిషోర్‌కుమార్, సాంబశివరావు, రామక్రిష్ణ ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి. నెం. 319/2025/ఇ1 తేది : 07-03-2025

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు ప్రకటన

నిట్ నెం. 64/జె.టి.ఓ./2024-25

మంగళగిరి తాడేపల్లి నగరపాలకసంస్థ - సాధారణ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 15 **అంచనా వ్యయము : రూ.91.52 లక్షలు**

పని నెం.01 నుండి 15 వరకు :
1) టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేది : ది.08-03-2025 ఉదయం 11-00 గం.ల నుండి

పని నెం. 5 కు :
2) టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరితేది : ది.11-03-2025 ఉదయం 11-00 గం.ల వరకు
3) ప్రైస్‌బిడ్ తెరచు తేది :ది.11-03-20225 మధ్యాహ్నం 02-00 గం.లకు

పని నెం. 1 నుండి 04 మరియు 06 నుండి 15 వరకు :
4) టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరితేది : ది.15-03-2025 ఉదయం 11-00 గం.ల వరకు
5) ప్రైస్‌బిడ్ తెరచు తేది : ది. 15-03-2025 మధ్యాహ్నం 02-00 గం.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.inచూడగలరు.

సం/- కమీషనర్, మంగళగిరితాడేపల్లి నగరపాలక సంస్థ.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 247/2024

సోమాదుల కుమారుడు ..వాది

వర్సస్

ఇందూరి వెంకటేశ్వర రెడ్డి ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

ఇందూరి వెంకటేశ్వర రెడ్డి
తండ్రి ఇందూరి గురవా రెడ్డి,
వ్యాపారం, వయస్సు సుమారు 45 సం.లు,
హిందూ,రుద్రవరం గ్రామం, ముప్పాళ్ల మండలం,
గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ:10-03-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచోమీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 07-03-2025 ఇట్లు

మోడీ పిచ్చయ్య యాదవ్,
అడ్వకేట్, గిద్దలూరు,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 246/2024

సోమాదుల కుమారుడు ..వాది

వర్సస్

ఇందూరి వెంకటేశ్వర రెడ్డి .. ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

ఇందూరి వెంకటేశ్వర రెడ్డి
తండ్రి ఇందూరి గురవా రెడ్డి,
వ్యాపారం, వయస్సు సుమారు 45 సం.లు,
హిందూ,రుద్రవరం గ్రామం, ముప్పాళ్ల మండలం,
గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ:12-03-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది,లేనిచోమీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 07-03-2025 ఇట్లు

మోడీ పిచ్చయ్య యాదవ్,
అడ్వకేట్, గిద్దలూరు,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 245/2024

సోమాదుల కుమారుడు ..వాది

వర్సస్

ఇందూరి వెంకటేశ్వర రెడ్డి ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

ఇందూరి వెంకటేశ్వర రెడ్డి
తండ్రి ఇందూరి గురవా రెడ్డి,
వ్యాపారం, వయస్సు సుమారు 45 సం.లు,
హిందూ,రుద్రవరం గ్రామం, ముప్పాళ్ల మండలం,
గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ :24-03-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది,లేనిచోమీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 07-03-2025 ఇట్లు

మోడీ పిచ్చయ్య యాదవ్,
అడ్వకేట్, గిద్దలూరు,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 244/2024

సోమాదుల కుమారుడు ..వాది

వర్సస్

ఇందూరి వెంకటేశ్వర రెడ్డి .. ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

ఇందూరి వెంకటేశ్వర రెడ్డి
తండ్రి ఇందూరి గురవా రెడ్డి,
వ్యాపారం, వయస్సు సుమారు 45 సం.లు,
హిందూ, రుద్రవరం గ్రామం, ముప్పాళ్ల మండలం,
గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 25-03-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచోమీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 07-03-2025 ఇట్లు

మోడీ పిచ్చయ్య యాదవ్,
అడ్వకేట్, గిద్దలూరు,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

బహిరంగ ప్రకటన

గుంటూరు సిటీ, కాపురస్తులైన **మట్టుపల్లి శకుంతల,** W/o.**శివప్రసాద్ గారి** సంజాయిషీ పొంది తెలియజేయునది.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని 1) మొవ్వ రాజ గోపాల్, తండ్రి: లేటు వెంకట రామ శర్మ, 2) సర్వరాజు వెంకట శ్రీవల్లి భర్త: శ్రీనివాస్ కుమార్, 3) వెంకట పావని మొవ్వ, భర్త: పాణి చంద్రశేఖర్ ద్వారకా నాథ్ గారు. నా క్లయింట్‌కు విక్రయ ఖరారు పడియున్నారు. సదరు ఆస్తికి సంబంధించిన పార్టిషన్ గల దస్తావేజు ద.నెం. 9481/1995, ది.22.12.1995 పోయినదని నా క్లయింట్ కు తెలిపి ఉన్నారు. కావున సదరు ఆస్తిని నా క్లయింట్‌కు విక్రయించు విషయంలో ఎవరికైనా అభ్యంతరాలు కాని, అక్షేపణలు కాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపు ఈ దిగువ చిరునామాకు తెలియపరుచవచ్చును.

షెడ్యూల్

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన గుంటూరు సిటీ, బ్రాడీపేట 3/11వ లైను బాపతు గుంటూరు గ్రామ, డి.నెం. 106/B రు సరియగు మునిసిపల్ పాత వార్డు నెం.2, కొత్త వార్డు నెం.3, బ్లాక్ నెం. 4 రు, టి.ఎస్ నెం. 225రు మింజుమలె మాకు హక్కు కలిగి మీకు, మేము విక్రయించి, స్వాధీన పరచిన చ.గ. 225 స్థలమున్నూ, ఇందులోని పాత దస్తావేజు దాఖలా డోర్ నెంబరు 5-25-73రు గల రేకుల షెడ్డు స్థలమునకు హద్దులు. **తూర్పు:** మీ తాలూకు (మట్టుపల్లి శకుంతల) ఆస్తి హద్దు అ.80-5 లు, **దక్షిణం:** బ్రాడీపేట 3వ లైన్ మునిసిపల్ కార్పొరేషన్ రోడ్ హద్దు అ 10-0 లు, **పడమర:** మీ తాలూకు (మట్టుపల్లి శకుంతల) ఆస్తి హద్దు అ 41-6 లు. **తిరిగి దక్షిణం:** మీ తాలూకు మట్టుపల్లి శకుంతల) ఆస్తి హద్దు అ 38-0 లు, **తిరిగి పడమర:** మీ తాలూకు, డాక్టర్ ధూళిపాళ్ళ మురళి మరియు ధూళిపాళ్ళ నళినీ గార్ల కాంపౌండ్ గోడ వగైరాల ఆస్తి హద్దు అ 38-0 లు, **ఉత్తరం:** వడ్లమూడి వెంకటరామ ప్రసాద్ గారి బాత్రూమ్ మరియు కాంపౌండ్ గోడ హద్దు అ 48-0 లు, ఈ హద్దుల మధ్య కొలతలకు తేలిన విస్తీర్ణం చ.గ. 225 లు లేక చ.మీ. 188-12 ర్లు స్థలమున్నూ ఇందులోని రేకుల షెడ్డు ఆస్తి.

మట్టుపల్లి వెంకట సుబ్బారావు,
అడ్వకేట్, సెల్: 9849512277
అరండల్ పేట, 9/1వ లైన్, గుంటూరు.

దావా సమన్లు

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్)వారి కోర్టులో

ఓ.యస్.నెం.386/2023

బిట్వీన్:
షేక్ పెద హుస్సేన్ .... వాది
మరియు
పుల్లాపంతుల సోమేశ్వర రావు వగైరాలు .... ప్రతివాదులు

టు,

1వ ప్రతివాది: పుల్లాపంతుల సోమేశ్వర రావు, తండ్రి.రామకృష్ణ రావు, నివాస డోర్ నెం.1-3-32, రైల్వే స్టేషన్ దగ్గర, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా.

3వ ప్రతివాది: పుల్లాపంతుల వెంకట రమణ మూర్తి, తండ్రి.రామ కృష్ణ రావు, నివాసం: ఫ్లాటు నెం:డోర్ నెం.1-బి, డోర్ నెం.5-72-57, రాగ సుధా అపార్ట్ మెంట్స్, పండరీపురం, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో 1&3 వ ప్రతివాదులు అయిన మీకు శ్రీకోర్టువారి ద్వారా సమన్లు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టువారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా మీకు సమన్లు తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది.15-04-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ,మీ అడ్వకేటు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే దావా మీపరోక్షముగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)

వాయిదాతేది:15-04-2025

వాసం సూరిబాబు,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు,
సెల్ : 9441368092

బహిరంగ ప్రకటన

మా క్లైంట్ నరసరావుపేట మండలం, లింగంగుంట్ల, అగ్రహారం గ్రామ కాపురస్తురాలు అయిన బూసిరెడ్డి రమణ w/o నరేష్ రెడ్డి వారి వలన సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా....

బూసిరెడ్డి నరేష్ రెడ్డి S/o కృష్ణారెడ్డి (లేట్) అనబడే వ్యక్తి బాధ్యతరాహిత్యంగా ఉంటూ చెడు వ్యసనాలకు బానిసై తెలిసిన వారి వద్ద తెలియని వారి వద్ద అప్పులు చేస్తూ జల్సాలకు పాల్పడుతున్నాడు. నరేష్ రెడ్డి అనే వ్యక్తికి అతని కుటుంబంతో కానీ కుటుంబ ఆస్తులతో కానీ ఎటువంటి సంబంధం లేదనియు కుటుంబ మరియు ఇతర ఆస్తులు కానీ అతనికి చెందవని మరియు హక్కులు లేవని ఇతరులు ఎవరైనా పైన తెలిపిన వ్యక్తి బూసిరెడ్డి నరేష్ రెడ్డి S/o కృష్ణారెడ్డి (లేట్) గారికి ధన లేదా వస్తు రూపేనా ఇచ్చిన ఎడల అతని కుటుంబానికి ఎటువంటి సంబంధం లేదని యావన్మందికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. బూసిరెడ్డి నరేష్ రెడ్డి అనే వ్యక్తికి ఎవరూ కూడా డబ్బులు అప్పు ఇవ్వడం కానీ వస్తువులు అప్పు ఇవ్వడం కానీ చేయరాదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడ మైనది.

ఇట్లు

సి.జె ప్రతాప్, అడ్వకేట్,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కొలనుకొండ గ్రామం, నివాసి అయిన తురుగోపు ముత్యాలరావు గారి భార్య తురుగోపు హేమలత వయస్సు 50 సం॥లు, ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ అయిన తురుగోపు హేమలత గారికి ది. 16-03-2007 న తహసిల్దార్ తాడేపల్లి వారు బి ఫారం పట్టా మంజూరు చేసినారు. సదరు ఆర్.సి.నెం 931/92-A, ది.20-02-1993. సదరు ఫ్లాట్ నెం 32/C, నివేశపు లేఅవుట్ నెం 97, సదరు స్థలము గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కొలనుకొండ గ్రామం నందు య.0.02 సెంట్లు ఖాళీ నివేశన స్థలం మంజూరు చేసినారు తద్వారా సంక్రమించియున్నది. ది.01-03-2025వ తేదిన ఇల్లు మారుతున్న సందర్భంలో తహసీల్దారు తాడేపల్లి వారు మంజూరు చేసిన ఒరిజినల్ ఇంటి స్థలం పట్టా పోయినది.

నా క్లయింట్ డూప్లికేట్ పట్టా కొరకు తహసీల్దారు తాడేపల్లి వారికి అర్జీ దాఖలు పరిచినారు. శ్రీయుత తహసీల్దారు వారు పేపర్ ప్రకటన కోరియున్నారు. అందు నిమిత్తంమై పేపర్ పబ్లికేషన్ చేయుచున్నాను. ఈ డూప్లికేట్ పట్టా మంజూరు విషయమై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో నేటి నుండి 7 రోజులలోపు తగు ఆధారాలతో వ్రాతపూర్వకముగా ఈ దిగువ అడ్రస్ కు తెలియపరచగలరు. లేని యెడల సదరు స్థలముకు డూప్లికేట్ పట్టా మంజూరు విషయమై అభ్యంతరములు ఎవరికిని లేవని తీర్మానించబడును. గడువు అనంతరం వచ్చే అభ్యంతరములు, వగైరాలు నా క్లయింట్స్ గానీ, సదరు ఆస్తిని గానీ బైండ్ చేయజాలవు.

మంగళగిరి,
తారీఖు : 06-03-2025

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్ : 9394076578

నోటీసు

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)వారి కోర్టులో

ఎ.యస్.నెం.161/2024

బిట్వీన్:
తాడిపర్తి శేషి రెడ్డి .....అప్పీలెంటు
మరియు
తాడిపర్తి నాగమ్మ వగైరాలు ... రెస్పాండెంట్లు

టు,

ఆర్-2:తాడిపర్తి సాంబి రెడ్డి, తండ్రి.లేటు కోటి రెడ్డి, నివాస డోర్ నెం.1-100,టి.చుండూరు (గ్రామం & మం), గుంటూరు జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా.

ఆర్-5:జోన్నల భానుమతమ్మ, భర్త.జగన్ మోహన్ రెడ్డి, నివాసం.4/21 బ్రాడీపేట, గుంటూరు.

పై నెంబరు అప్పీలు దావాలో 2 & 5వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీకోర్టువారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టువారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా నోటీసు తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది.10-03-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ. గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ,మీ అడ్వకేటు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే దావా మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)

వాయిదాతేది:10-03-2025

గుండవరపు పద్మవల్లి,
అప్పీలెంటు తరపు అడ్వకేట్,
కొత్తపేట,గుంటూరు,

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION) :: GUNTUR

E.P.No. 10 / 2023 IN O.S.No. 138 / 2016

Between:
Samayamatula Sridhar. ...D.Hr
And
Gidiseva Nagini ...J.Dr

పైనెంబరు ఇ.పి.లో ఇస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన జె.డి. ఆర్ తాలూక ఆస్తిని వేలంవేయుటకు శ్రీ కోర్టు వారు **ది.08-04-2025**వ తేదికి వాయిదావేసినారు. కావున వేలం పాటలో పాల్గొన దలచినవారు వాయిదారోజున **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాట పాడుకొన వచ్చును. కోర్టు వారి షరతులకులోబడి వేలంపాట జరుగును.

Schedule:Property situated at Guntur District-Guntur Sub-District, Guntur Rural Mandal, Etukuru Grama Panchayat, Etukuru Village, D.No.138/D is being bounded by :- East Property belongs to JDR South Property sold by Alla Veeraiah to others. West Circar Road. North Road left as passage for Bullock Carts from the property of JDR in the Eastern side. within these boundaries a shed in an extent of Ac.0.42 cents.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

మార్కెట్ విలువ : రూ.1,32,13,200/-
డి.హెచ్.ఆర్. విలువ : రూ.50,00,000/-
అమీనా విలువ: రూ.1,00,00,000/-
వేలం వాయిదా ది.08-04-2025
ఫర్ధర్ హియరింగ్ ది.23-04-2025
ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్, డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్
రవీంద్ర నగర్, గుంటూరు.సెల్: 9849084816

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

యం.వి.ఓ.పి.నెం.1267/2023

బిట్వీన్:
ఆకి స్రవంతి వగైరాలు ...పిటీషనర్లు
మరియు
యం.సిహెచ్.శ్రీనివాస రావు @ మారాసు చిన్న శ్రీనివాస రావు వగైరా .....రెస్పాండెంట్లు

టు,

ఆర్-1: యం.సిహెచ్.శ్రీనివాసరావు @ మారాసు చిన్న శ్రీనివాస రావు, తండ్రి.ఆంజనేయులు, నివాస డోర్ నెం.14-3ఎ,గోరంట్ల, గుంటూరు,గుంటూరు జిల్లా.(కారు డ్రైవర్,నెం.AP16 CZ5417)

పై నెంబరు యం.వి.ఓ.పి.లోని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారం కొరుచూ దాఖలు చేసిన పిటీషనులో 1వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:27-03-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:27-03-2025

కె.దశరథరామి రెడ్డి,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
గుంటూరు.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

యం.వి.ఓ.పి.నెం.1173/2022

జంపాని గోపీనాథ్, మైనరు అయినందున గార్డియన్ తండ్రి.జంపాని సాంబశివరావు ....పిటీషనరు
మరియు
గోర్ల వెంకట రామా రెడ్డి వగైరాలు...రెస్పాండెంట్లు

టు,

ఆర్-1: గోర్ల వెంకట రామా రెడ్డి, తండ్రి.నర్సి రెడ్డి, నివాస: డోర్ నెం.4-4-20,1/4వలైను రామన్న పేట, గుంటూరు (సిటీ & జిల్లా)
(లారీ ఓనర్, నెం.AP16TE5649)

పై నెంబరు O.P. ని పిటీషనరు యాక్సిడెంటుకు నష్ట పరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:03-04-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:03-04-2025

కె.శివప్రసాద్,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు,సెల్: 9848119447

శాంతకుమారికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

10న అంగన్వాడీల ధర్నా

ప్రజాశక్తి - నాదెండ్ల

అంగన్వాడిలకు వేతనాలు పెంచాలి గ్రాడ్యుటి అమలు చేయాలని మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్‌గా మారుస్తూ జీవో ఇవ్వాలని కోరుతూ ఈనెల 10వ తేదీన విజయవాడలో ధర్నా చౌక్‌వద్ద జరగబోయే మహాధర్నా కార్యక్రమంలో నాదెండ్ల ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి హెల్పర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొనాలంటూ నాదెండ్ల ప్రాజెక్టు పరిధిలోని సిడిపిఓ శాంత కుమారికి శుక్రవారం మెమరాండం అందజేశారు. కార్య క్రమంలో పలనాడు జిల్లా అంగన్వాడీ హెల్పర్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి మల్లేశ్వరి పాల్గొని వారి డిమాండ్లను తెలిపారు అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని గ్రాడ్యుటి అమలు చేయాలని రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీసెంటర్లను మెయిన్ సెంటర్‌లగా మార్పు చేస్తూ జీవోలు ఇవ్వాలని హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలని రాజకీయ జోక్యం అరికట్టాలని సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని సాధికారత సర్వేలో ప్రభుత్వ జీవోలు ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలి సర్వీసులో ఉండి చనిపోయిన వారికి మట్టి ఖర్చులకు రూ. 20వేలు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సమ్మెకాలంలో చనిపోయిన వారికి కూడా అమలు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు జి.సావిత్రి చిలకలూరిపేట సిఐటియు కన్వీనర్ పేరు బోయిన వెంకటేశ్వర్లు అంగన్వాడి టీచర్లుఆయాలు పాల్గొన్నారు.

పి4 సర్వేపై సచివాలయ ఉద్యోగులకు శిక్షణ

ప్రజాశక్తి - దుర్గి

మార్చి 8వ తేదీ నుండి 18వ తేది వరకు పి4 సర్వే పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో మండలం కేంద్రమైన దుర్గిలో శుక్రవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మధ్యాహ్నం 2గంటలకు సచివాలయ ఉద్యోగులకు పి4 సర్వేపై అవగాహన కల్పిచేందుకు శిక్షణ తరగతులు జరిగాయి. యంపిడిఓ శివ ప్రసాద్ సర్వేను ఎలా చేయాలో సచివాలయ ఉద్యోగులకు వివరించారు. తమ క్లస్టర్ లోఉన్న కుటుంబాలకు సంబంధించిన 27రకాలప్రశ్నల్నినింపాల్సి ఉంటుంది.వారి లాగిన్‌లో ఆయా కుటుంబాలవివరాలు ఉంటాయి ఇంట్లో ప్రభుత్వఉ ద్యోగులుఉన్నారా? కరెంట్, నీళ్ల కనెక్షన్స్ ఉన్నా యా?అనిఇలాసర్వే ఫారంను ఈ నెల18వతేదిలోపు సేకరించాలన్నారు. ఈ నెల 21వ తేదీన జరిగే గ్రామ సభల్లో జాబితాను ప్రదర్శించలన్నారు. విఓపి ఆర్థి సత్య ప్రసాద్ మాట్లాడు తూ ప్రభుత్వం 2047 విజన్ లోభాగంగాప్రతికుటుం బం ప్రగతి పదంలో ఎదగాలని 10అంశాలనుప్రతిష్టాత్మ కంగా ప్రవేశ పెట్టిందన్నారు. సచివాలయ ఉద్యోగులు 10రోజుల్లో సమర్ధవంతంగా కుటుంబ సర్వే పూర్తి చేయాలన్నారు. గ్రామంలో పేదల్లో పేదలు 20శాతం మందిని ఆర్థికంగా అభివృద్ధి చెందిన 10శాతం మందిని సర్వే ప్రక్రియలో గుర్తించి వారి వివరాలు నమో దు చేయాలన్నారు. ఎంపిక వి ధానంలో నిర్థిష్ట ధోరణితో వ్యవహారించరాదని తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి సచివాలయ ఉద్యోగులు పాల్గొని శిక్షణ పొందారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఈపూరు, ఎ ముప్పాళ్ళ, కొచ్చర్ల, ఊడిజర్ల విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని విద్యుత్ లైన్‌ల మరమ్మతుల కారణంగా నేడు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈఎస్ గాంధీ బాబు శుక్రవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మహిళా దినోత్సవం సందర్భంగా క్రీడలు, సత్కారాలు

అధికారిని సన్మానిస్తున్న మహిళలు

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు మండల తహాశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా మహిళా దినోత్సవ వేడుకలు ఏపీవిఆర్‌ఓలు, ఎపీజేఏసీ అమరావతి పల్నాడు జిల్లా మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ విజయ శ్రీ, ఎంపీడీవో హేమలతా దేవి ఏపీ జెఎసి అమరావతి పల్నాడు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు,ఉప తహసీల్దార్ శ్రీమతి ఎన్.అనూరాధ, ఏపీ జెఎసి అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, కోఆ పరేటివ్ డిపార్ట్మెంట్ మల్లేశ్వరి, పిటిడిసి డివిజన్ అధ్యక్షురాలు దిల్షాద్ బేగం, ఎఇఓ నాగరత్నం, అందరూ మండల మహిళా ఉద్యోగులు, అన్ని గ్రామాల సచివాలయాల మహిళా ఉద్యోగులు, అందరూ గ్రామ రెవెన్యూ అధికారులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా అధికారులు కేక్ కట్ చేశారు. అమరావతి మహిళా విభాగ సభ్యులు మహిళా అధికారులకు శాలువాలతో సత్కరించి, మోమెంటోలు బహూకరించారు.

ధనలక్ష్మిని సన్మానిస్తున్న బిసి హాస్టల్ విద్యార్థులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణానికి చెందిన జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని కృష్ణమహాల్ సెంటర్‌లో వున్న బిసి మహిళల హాస్టల్లో మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రంగాలలోమహిళలు ముందు వరుసలో ఉన్నారన్నారు. హాస్టల్ వార్డెన్ దుర్గాదేవిని సత్కరించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి దార్లబుజ్జిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సభ్యులు షేక్‌బాజీ, చంద్రం, బుల్లిబాబు, ధూళిపాళ శ్రీనివాసరావు, పాల్గొన్నారు..

ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

ప్రజాశక్తి - వినుకొండ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.స్కూల్ కరెస్పాండెంట్ ఫాదర్ ప్రసాద్ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియ చేశారు.బాలికల కు, బాలురు రక్షా బంధనము కట్టి అక్క చెల్లెమ్మలకు, అందరికీ బాసటగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. హాజరైన విద్యార్థిని, విద్యార్థుల మాతమూర్తులకు , పూలతో సన్మానం చేసి గౌరవించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ బాల శౌరయ్య మాట్లాడుతూ నేడు అన్ని రంగాలలో స్త్రీలు ఉన్నారని స్త్రీ పురుష భేదాలు నేడు లేవని అన్నారు. బాలికలు చక్కగా చదువుకొని జీవితంలో మంచి ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని అన్నారు. "ఎంత గొప్ప రాజు ఐనా తల్లికు బిడ్డే "ప్రతి వ్యక్తి విజయం వెనుక ఒక స్త్రీ (మాత మూర్తి) ఉంటుంది. అని సందేశాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా టీచర్స్ వీర, రాజేశ్వరి, మేరీ, లక్ష్మి శైలజలను అభినంధించి దుశ్శాలువా, పూలమాలలతో సన్మానించారు. చివరిగా బాలికలు మహిళల గొప్ప తనం తెలియ చేప్పే గీతాలకు సాంస్కతిక నత్యాలు ప్రదర్శించారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం రొంపిచర్ల మండలం మునమాక గ్రామ ఎస్సీ కాలనీలో గల ఎలిమెంటరీ పాఠశాలలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ అశ్రీపున్‌ను, స్కూల్ ఉపాధ్యాయిని నాగలక్ష్మిని మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మేశ్వరరావు దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామయ్య, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నరసరావుపేట పట్టణంలోని రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ కె. అమలకుమారిని ట్రస్ట్ చైర్మన్ పూనూరి కృష్ణకుమారి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమల కుమారి మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యాన్ని అందించే విధానంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి రసాయన ఎరువులు పురుగు మందులు ఉపయోగించకుండా ప్రకృతి వ్యవసాయ విధానంలోనే పంటలను పండించాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్‌సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

అమల కుమారిని సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

12న వ్యవసాయ కూలీల చలో విజయవాడ

జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు - కరపత్రం ఆవిష్కరణ

పనుల్లేక వలసెళ్తుంటే కూలీలు దొరకడం లేదంటూ దుష్ప్రచారమని విమర్శ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉపాధిహామీ, వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై ఈ నెల 12న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రవిబాబు పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణం కోటప్ప కొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం విజయవాడ మహాధర్నా కరపత్రాలను వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుండగా వారిలో కౌలు రైతులే అధికమని అయినా వీరికి ఎటువంటి చట్టాలు లేవన్నారు. నాట్లు నుంచి నూర్పిడి వరకు యంత్రాలు రావడంతో పని దొరకక ఉపాధి కోసం వలసలు పోతుంటే మరో పక్క కూలీలు దొరకడం లేదని భూస్వాములు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. దేశంలో లక్షల కోట్ల ప్రజాధనాన్ని ప్రభుత్వాలు కొల్లగొట్టి కార్పొరేట్లకు కట్టబెడుతున్నారన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక నిత్యం పొట్ట కూటి కోసం కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. వలస కూలీల సమస్యలు పరిష్కరిం చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందా యన్నారు. ఉపాధిహామీ చట్టానికి బిజెపి నిధులు కుదించడం కూటమి ప్రభుత్వం ఉపాధిని వ్యవసాయానికి అనుసంధానం చేసి పేదల పొట్ట కొడుతుందన్నారు. 100 రోజులు ఉపాధిపని పూర్తయిన ప్రాంతంలో అదనంగా పని దినాలు కల్పించాలని, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వలస కార్మికులకు ఉచితంగా రవాణా, బియ్యం, గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్నారు. ప్రతి దళిత కాలనీకి రెండు ఎకరాల స్మశాన స్థలం, ఈనెల 12న విజయ వాడ ధర్నా చౌక్ వద్ద జరగనున్న మహాధర్నాకు ప్రతి గ్రామం నుండి వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకం కూలీలు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏ.లక్ష్మీశ్వరరెడ్డి, కొమ్ముల నాగేశ్వరరావు, ఏపూరి వెంకట శ్వర్లు, ఈవూరి లక్ష్మారెడ్డి, కె కె రెడ్డి, టి పెద్దిరాజు, ఆశీర్వాదం, వెంకటేశ్వర్లు, బి.నరసింహారెడ్డి, ఆంజ నేయులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వ్య.కా.నాయకులు

రేపు ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - యడ్లపాడు : మండల కేంద్రమైన యడ్లపాడులోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విజయవాడ హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్, గుంటూరు హెల్త్ కేర్ హాస్పిటల్, శ్రీకష్ణ ఫ్రీ మెడికల్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో పుటిగంపు సరిత ఫౌండేషన్ గుత్తావారి పాలెం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఫౌండేషన్ చైర్మన్ పుట్టిగంపు వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఉదయం తొమ్మిది నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించే వైద్య శిబిరానికి వచ్చి వచ్చి పరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ చేసుకుని మందులు వాడటం వల్ల కొంత మేర ప్రయోజనం ఉంటుందని అన్నారు. ఈ క్యాంపులో క్యాన్సర్‌కు సంబంధించి విజయవాడ హెచ్ సి జి క్యాన్సర్ హాస్పటల్ వారు క్యాన్సర్ స్క్రీనింగ్ (పాప్ స్మియర్, పిఎస్‌ఎ, సిఏ 125) రూ.5వేల విలువైన పరీక్షలు అవసరమైన వారికి ఉచితంగా చేస్తారని, గుండె జబ్బులకు సంబంధించి గుంటూరు హెల్త్ కేర్ హాస్పిటల్ వారు బిపి, షుగర్, ఈసీజీ, టుడి, ఎకో, పరీక్షలు ఉచితంగా చేస్తారని, అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా ఇస్తారని తెలిపారు.

సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను వాడొద్దు

మున్సిపల్ కమిషనర్ డి వేణుబాబు

మాచర్ల : ప్రభుత్వం నిషేదించిన సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను వాడవద్దని మున్సిపల్ కమిషనర్ డి వేణు బాబు ప్రజలకు సూచించారు. ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లా డుతూ ప్రభుత్వం మంచి, చెడులను గ్రహించి తీసుకున్న నిర్ణయాలను ప్రజలు పాటిస్తే సమాజాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. వర్జిన్ లేదా రీసైకిల్ చేయబడిన 120 మైక్రాన్ల మందం లోపు ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, 50 మైక్రాన్ల మందం కంటే తక్కువ ఉన్న ప్యాకేజింగ్ కోసం ఉపయోగించే ప్లాస్టిక్ షీట్‌తో చేసిన కవర్లు, వస్తువులను చుట్టే కవర్లను ప్రభు త్వం నిషేధించినందున వాటిని ప్రజలు వాడవద్దని సూచించారు. 100 మైక్రాన్ల మందం లోపు ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, స్పూన్లు, కత్తులు, గడ్డి తదితర, ప్లాస్టిక్ స్టిక్‌లు, జెండాలు, మిఠాయి కవర్లు, ఐస్ క్రీమ్ స్టిక్‌లు, ఇయర్ బడ్స్ కూడా ప్రభుత్వం నిషేధించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగంగా కూడ కాల్చటం నేరమ న్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన క్యాన్సర్ లాంటి ప్రమా దకరమైన రోగాలు వేగంగా విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వీటికి ప్రత్యామ్నాయంగా ప్రజలు క్లాత్ బ్యాగులు, జూట్ బ్యాగులు, గాజుపాత్రలు, చెక్కతో చేసిన వస్తువులను, క్లాత్ బ్యానర్లు, సహజ పువ్వులు లేదా ఆకులు, గుడ్డ జెండాలు, పేపరు జెండాలు, కాగితం చుట్టడం, గుడ్డ చుట్టడం వినియోగించాలన్నారు. ప్రభుత్వం నిషేదించిన సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఐటమ్స్ తయారు చేసినా, అమ్మకాలు జరిపినా, వినియోగించినా నేరమని, అందుకు తగిన పెనాల్టీ ఉంటాయని తయారీదారులను, వ్యాపారులను, వినియోగదారులను హెచ్చరించారు. సమావేశంలో పర్యావరణ ఇంజనీర్ గౌతమి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

పంటలకు మద్దతు ధరల చట్టం తేవాలి

10న గుంటూరులోని వ్యవసాయ కమిషనరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-తాడేపల్లి: రైతులు పండించే అన్ని రకాల పంటలకు మద్దతు ధర వర్తించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు తేవాలని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు డిమాండ్ చేశారు. తాడేపల్లి మండల కమిటీ సమావేశం అధ్యక్షులు మోదుగుల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన శుక్రవారం స్థానిక మేకా అమరారెడ్డి భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్‌రావు మాట్లాడుతూ రైతుల స్థిరీకరణ నిధి రూ.3 వేల కోట్లకు పెంచాలని కోరారు. 2021లో ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా నాయకులకు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను భూములు నుండి వెళ్లగొట్టడానికి వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకు అప్పగించడానికి బిజెపి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. డిజిటల్ అగ్రి మిషన్ పేరుతో 11 కోట్ల మంది రైతులను భూమి నుండి దూరం చేసే ప్రయత్నం జరుగుతుందని వెల్లడించారు. నేషనల్ ఫ్రేమ్ వర్క్ పాలసీ, అగ్రికల్చర్ మార్కెటింగ్ పేరుతో కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కూటం ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆడమన్నట్లు ఆడుతుందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు బిగింపును వ్యతిరేకించడంతో పాటు, పగలగొట్టండని రైతులకు పిలుపునిచ్చిన ప్రస్తుత మంత్రి నారా లోకేష్ నేడు ఆయన సాక్షిగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని విమర్శించారు. కంది, మినుము తదితర వాణిజ్య పంటలకు ప్రస్తుత కాలంలో ధరలు పతనమై రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధర ఏ విధంగా సరిపోవటం లేదని తెలిపారు. ఇతర రాష్ట్రాలు ధాన్యం పండించే రైతులకు బోనస్ ప్రకటించగా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఉచిత ఇన్సూరెన్స్ పథకానికి మంగళం పాడారని ఎద్దేవా చేశారు. రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మిర్చికి రూ.20 వేలు, పసుపుకు రూ.15 వేలు మద్దతు ధర ఇవ్వాలని కోరారు. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు క్వింటా పసుపుకు 7 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించడంతో పాటు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి పెదవడ్లపూడి బకింగ్ హోమ్ కెనాల్ పై హై లెవెల్ ఛానల్ పనులు పూర్తిచేసి బ్రిడ్జి నిర్మించాలని కోరారు. చిర్రావూరు లో పశువుల ఆసుపత్రి నిర్మించాలని డిమాండ్ చేశారు. కేఎల్‌యు రోడ్డును పూర్తి చేయాలని కోరారు. ఈ నెల 10వ తేదీ గుంటూరు చుట్టుగుంట సెంటర్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, నాయకులు డి వెంకటరెడ్డి, పల్లె కృష్ణ, చింత శ్రీరామ్, ప్రసాద్ పాల్గొన్నారు.

18న మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 18న విజయవాడలో జరిగే ధర్నాలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు దేవకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలుగా జీతాలు, ఐదు నెలలుగా పెండింగ్ బిల్లులు రాకపోతే ఎలా వండిపెట్టాలని ప్రశ్నించారు. ప్రభుత్వాలు వారి గొప్ప కోసం మెనూలు మారుస్తున్నారని, కానీ వాటికి కావాల్సిన పదార్థాలు మాత్రం ఇవ్వట్లేదన్నారు. పెండింగ్ బకాయిలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. జనవరిలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల మెనూఛార్జీలు పెంచామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కార్మికులకు ఎందుకు పెంచిన జీతాలు ఇవ్వలేదని ప్రశ్నించారు. గ్యాస్ సిలిండర్లు రిలీజ్ చేయాలని, యూనిఫామ్, బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.షమీ, లక్ష్మీ, ఆదిలక్ష్మి, పార్వతి, రాజు పాల్గొన్నారు.

నాటి తరం సినిమాలపై పరిశోధనలు జరగాలి

కాంచనమాల పుస్తకావిష్కరణలో డాక్టర్ దక్షిణామూర్తి

ప్రజాశక్తి-తెనాలి: ప్రేక్షకులకు నిజమైన వినోదాన్ని ఉన్నత విలువలను చాటిన నాటితరం సినిమాలపై నిరంతర పరిశోధన జరగాలని, నేటితరానికి ఆ విశేషాలను అందించాలని చైతన్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి అన్నారు. అలనాటి సినీ తార కాంచనమాల జీవితంపై 'తెలుగు సినిమా డ్రీమ్‌గర్ల్ కాంచనమాల' పేరుతో గుంటూరుకు చెందిన చరిత్ర పరిశోధకుడు పారా అశోక్‌కుమార్ సంపాదకత్వంలో తీసుకొచ్చిన మోనోగ్రాఫ్ పుస్తకావిష్కరణ శుక్రవారం ఆమె స్వస్థలమైన తెనాలిలో జరిగింది. భారత సాంస్కృతిక సహకార స్నేహసంఘం (ఇస్కఫ్) ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కార్యాలయంలో ఏర్పాటైన సభలో పుస్తకాన్ని డాక్టర్ దక్షిణామూర్తి ఆవిష్కరించారు. కాంచనమాల జీవితాన్ని పరిశోధించి చక్కని పుస్తకంగా తీసుకొచ్చిన అశోక్‌కుమార్‌ను ఆయన అభినందించారు. ప్రజాసాహితి ప్రధాన సంపాదకుడు కొత్తపల్లి రవిబాబు మాట్లాడుతూ బాలివుడ్ నటీమణి హేమమాలిని కన్నా ముందే తెలుగునాట డ్రీమ్‌గర్ల్‌గా కాంచనమాల వెలుగొందారని చెప్పారు. ఆమె చరిత్రను నేటితరానికి పరిచయం చేయటం గొప్ప విషయమన్నారు. ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి మాట్లాడుతూ

కాంచనమాలతోనే తెనాలికి ఆంధ్రాప్యారిస్ అని పేరొచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మొవ్వా సత్యనారాయణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, డాక్టర్ కె.రామరాజు, లలితానంద ప్రసాద్, యడ్లపాటి వెంకటేశ్వరరావు, జుగాష్‌వలి, జీఎస్ నాగేశ్వరరావు, కొండముది రమేష్‌బాబు, ఆరాధ్యుల కన్న, అన్నపూర్ణ, లక్కరాజు లక్ష్మణరావు, లక్ష్మణశాస్త్రి, చందు సూర్య, కన్నెగంటి మధు, బొల్లిముంత కృష్ణ పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-తెనాలి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం డిఎస్పి బి జనార్దన్‌రావు నేతృత్వంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఐతానగర్ లింగారావు సెంటర్‌లో ర్యాలీని టూటౌన్ సిఐ రాముల నాయక్ ప్రారంభించారు. ర్యాలీలో పట్టణానికి చెందిన ఈగల్ క్లబ్, పోలీసులు, ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. డిఎస్పీ మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ యువతను పెడదారి పట్టిస్తున్నాయని, వాటిని అరికట్టడంతో డ్రగ్స్ మత్తులో జరుగుతున్న అఘాయిత్యాలు, మహిళలపై అరాచకాలకు అడ్డుకట్ట వేసినట్టు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ మల్లికార్జునరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చేబ్రోలు :** వడ్లమూడిలోని సంగం డైరీ ప్రొడ్యూస్ కంపెనీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐపిఎస్ దీక్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని, అందుకు ప్రతి ఇంట్లో కూడా ఆడపిల్లలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు ఎస్ఐ డి.వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి శ్రీదేవి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.లలిత, లాయర్ సత్తెయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తెనాలిరూరల్:** సోషల్ మీడియాతో మహిళలు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెనాలి సబ్ కలెక్టర్ వి సంజన సింహ అన్నారు. కొత్తపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రువారం ఏర్పాటుచేసిన మహిళ దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఎంపిడిఓ అత్తోట దీప్తి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో మహిళ గ్రూపులు ఏర్పాటు చేసిన పలు ఉత్పత్తులను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో లెమన్ స్పూన్, మ్యూజికల్ ఛైర్స్ ఆటపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి ఎ.నాగేశ్వరరావు, వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ జయశ్రీ, తెనాలి సిడిపిఓ డాక్టర్ ఎం సునీత, డిఎల్డిఓ శ్రీదేవి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తాడేపల్లి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెనుమాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయినులను ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వి.పూర్ణచంద్రశేఖరరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మంగళగిరి రూరల్:** నిర్మల ఫార్మసీ కాలేజీలో జరిగిన ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా డా. కీర్తి బొలినేని , గౌరవ అథితులుగా ఎసిపి కె.లతాకుమారి పాల్గొన్నారు. పోటీలో గెలిచిన వారికి కరస్పాండెంట్ సిస్టర్.జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డా.బి.పాములరెడ్డి , ఎస్ఎస్‌డబ్ల్యుఏఎస్ఏ ఫౌండేషన్ ఫౌండర్ అనితా జ్యోతి బహుమతులు అందజేశారు. **ప్రజాశక్తి-గుంటూరు:** హిందూ ఫార్మసీ కళాశాలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం, చైర్మన్ జూపూడి రంగరాజు, ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంఎస్ చైతన్యకుమారి, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ డాక్టర్ శిల్పాచౌదరి నల్లపనేని, కళాశాల గౌరవ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకష్ణమూర్తి, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యశిబిరం నిర్వహించారు.



నిర్మల ఫార్మసీ కళాశాలలో

లారీ ఎక్కిన పడవ..!

ప్రజాశక్తి-తాడేపల్లి: వామ్మో.... ఇంత పెద్ద పడవ... అయినా నదిలో నీటిపై తేలియడాల్సిన పడవ ఇలా రోడ్డుపై దర్జాగా 16 టైర్ల భారీ లారీ మీద వెళుతుంది ఏమిటా అని పట్టణ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నదుల్లో నుండి డ్రెడ్జింగ్ పద్ధతి ద్వారా ఇసుకను బయటికి తీసుకురావడానికి ఉపయోగించే ఈ పడవను నెల్లూరు నుండి రాజమండ్రికి తరలిస్తున్నట్టు డ్రైవర్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం తాడేపల్లి బైపాస్ రోడ్‌లో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా నెమ్మదిగా వెళుతున్న లారీపై ఎక్కిన పెద్ద పడవను రోడ్డు వెంట వెళ్లే వాహనదారులు, స్థానిక ప్రజలు ఆగి మరీ ఆశ్చర్యంగా తిలకించారు. కొంతమంది ఉత్సాహవంతులు లారీ ఎక్కిన పడవను తమ సెల్ ఫోన్లలో బంధించారు.



యూత్ ఫెస్ట్‌లో వర్సిటీకి పతకాలు

ప్రజాశక్తి-ఎఎన్‌యు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నేషనల్ యూత్ ఫెస్టివల్లో మెరిసింది. నోయిడా లోని అమిటి యూనివర్సిటీలో జరిగిన 38వ అంతర్ విశ్వవిద్యాలయాల నేషనల్ యూత్ ఫెస్టివల్ పోటీలలో మూడు పతకాలు సాధించి వర్సిటీ కీర్తిని రెట్టింపు చేసింది. అందులో మెహేందిలో మొదటి బహుమతి మైమ్ లో మూడో బహుమతి స్పాట్ ఫోటోగ్రఫీలో మూడవ బహుమతి సాధించాయని యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్. మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి విసి ఆచార్య కే. గంగాధరరావు, ఇన్చార్జి రెక్టార్ ఆచార్య కే. రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ జి. సింహాచలంలు వర్సిటీ యూత్ ఫెస్టివల్ జట్టును అభినందించారు. అలాగే జట్టు జాతీయస్థాయిలో పతకాలు సాధించేలా తర్ఫీదు ఇప్పించి కృషి చేసినందుకు కోఆర్డినేటర్ మురళీమోహన్‌ను అభినందించారు.

ఘనంగా కిట్స్ అక్షర్ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు: యనమదలలోని కిట్స్ అక్షర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు ధృతీ హాస్పిటల్ డాక్టర్ ఆర్.హరికృష్ణ, సినీ హాస్యనటులు రఘుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జబర్దస్త్ నుండి బుల్లెట్ భాస్కర్, ఫేమా, నరేష్, జితేంధర్ సందడి చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్, డైరెక్టర్ జి.సాంబశివరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకోటయ్య, సినీ నటులు రఘుబాబు చేతులు మీదగా బహుమతులు ప్రదానం చేసారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

బాలికా విద్య ద్వారానే దేశాభివృద్ధి

ప్రజాశక్తి-గుంటూరు: పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సంస్కృతి-2025 పేరుతో నిర్వహిస్తున్న సాంకేతిక, సాంస్కృతిక, క్రీడా జాతీయస్థాయి పోటీలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈ వేడుకులకు ముఖ్య అతిథిగా విజ్ఞాన్స్ ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సినీ నటులు, నిర్మాత మాదాల రంగారావు, కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. లావు రత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న అతి కొద్ది కళాశాలలో మలినేని కళాశాల ఒకటని చెబుతూ డాక్టర్ మలినేని పెరుమాళ్లను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రముఖ గాయని గీతామాధురి పాటలు పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డాక్టర్ ఎన్.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవాలకు తరలి రావాలి

ప్రజాశక్తి - మాచర్ల :

పిఠాపురంలో ఈనెల 14వ తేదీన జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పల్నాడు ప్రాంతం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని జనసేన పార్టీ నర్సరావుపేట పార్లమెంట్ సమన్వయ కర్త కిలారి రోశయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉందన్నారు. ఉప ముఖ్య మంత్రిని గౌరవించలేని మనిషి ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా చేశాడంటే రాష్ట్ర ప్రజలకు చాలా అవమాన కరంగా ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పులి హరి, సమన్వయకర్త బూస రామాంజ నేయులు, నాయకులు నక్షత్రపు ప్రసాదరావు, అంబటి నరసింహారావు, కొమర లాల్ కష్ణ, షేక్ మదీనా, గంధం మల్లయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు ప్రజాదర్బార్

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాయి. వినుకొండ కొత్తపేటలోని చీఫ్ విప్ కార్యాలయంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు.పతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు.

గీతాంజలి హైస్కూల్, లీడ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఘనంగా కల్చరల్ ఫెస్ట్

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక గీతాంజలి హై స్కూల్, లీడ్ స్కూల్స్ వారు కల్చరల్ ఫెస్ట్‌ను సంయుక్తంగా ఈరోజు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీతాంజలి విద్యాసంస్థల వ్యవస్థాపకులు శ్రీ ఎండ్లూరి శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చిన్నారులు మంచి నడవడికతో మంచి ఉన్నత స్థాయికి చేరుకొని జీవితంలో తమ లక్ష్యాలను నెరవేర్చుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. కష్ణవేణి, కారాస్పాండంట్ వై.లక్ష్మణ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ అత్యవసర సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మండల పరిషత్ అత్యవసర సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఫణికుమార్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందన్నారు. సమావేశంలో రాబోవు ఎండాకాలంలో తాగు నీటిసమస్య, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుపై, 2024-25 సవరణ బడ్జెట్ 2025-26 అంచనా బడ్జెట్ అమెదం కోసం చర్చిస్తారని తెలిపారు. ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

సెంట్రల్ జోన్ బాల్‌బ్యాడ్మింటన్ జట్టుకు నాగూర్‌బీ ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నాగూర్‌బీని అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది

నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి గ్రామ పరిధిలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ చదువు తున్న డి.నాగూర్‌బీ, జె.ఎన్.టి.యు కాకినాడ సెంట్రల్ జోన్ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు శుక్రవారం తెలిపారు. జె.ఎన్.టి.యు కాకినాడ పరిధిలోని ఒంగోలు పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళల విభాగంలో జరిగిన సెంట్రల్ జోన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభచాటిన నాగుర్‌బీ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికయిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని కళా శాల చైర్మన్ షేక్.మీరావలి, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ షేక్.కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్.మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్.నజీమాలు విద్యార్థిని అభినందించారు. వారు మాట్లాడుతూ సెంట్రల్ జోన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో మహిళల విభాగంలో వివిధ కళాశాలల విద్యార్థినిలు తలపడగా తమ కళాశాల విద్యార్థిని యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 29న తమిళనాడు కరైకుడి అలగప్పా యూనివర్సిటీలో జరగనున్న యూని వర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ మహిళల జట్టు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలో ప్రతిభచాటిజిల్లాకు, కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. నాగూర్‌బీని కళాశాల వ్యాయామ విభాగాధిపతి హెచ్ గంగాధర్, ఇ.సి.ఇ విభాగాధిపతి బషీరా అభినందించారు.

మెరుగైన విద్యుత్ సరఫరాకు చర్యలు

నరసరావుపేట ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సిహెచ్ రాంబొట్లు

సాధారణ తనిఖిలో ఏఈ రాంబొట్లు

ప్రజాశక్తి-ఈపూరు

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు నరసరావుపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ రాంబొట్లు అన్నారు. సాధారణ తనిఖీలలో భాగంగా మండలంలోని ఈపూరు, ఎ ముప్పాళ్ళ,కొచ్చర్ల, ఊడిజర్ల విద్యుత్ ఉప కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో రాంబొట్లు మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ బకాయిలను రైతులు సకాలంలో చెల్లించాలన్నారు. గృహాల విద్యుత్ వినియోగం కోసం లోడు పెంచుకునేందుకు 50శాతం రాయితీతో వినియోగదారులకు విద్యుత్‌సంస్థ అవకాశం కల్పించిందన్నారు. లోవోల్టేజి సమస్యను అధిగ మించేందుకు 132/33 కెవివిద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు కోసం, వినుకొండ అర్బన్ పరిధిలో రెండు 33 కెవి విద్యుత్ కేంద్రాలు, వినుకొండ రూరల్ గ్రామాలైన నాగులవరం, నడిగడ్డలో 33 కెవి విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామన్నారు. వ్యవసాయ అవసరాలకు మెరుగైన విద్యుత్ అందించడంలో భాగంగా బొల్లాపల్లి మండలంలో గుట్లపల్లి, ముగుచింతలపాలెం గ్రామాలలోని విద్యుత్ ఉపకేంద్రాలలో 5ఎంవిఎ సామ ర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. డివిజన్ స్థాయిలో కేటగిరి-2, ప్రభుత్వ కార్యా లయాలకు 1068 స్మార్ట్ మీటర్లు బిగించడం జరి గిం దన్నారు. సూర్య ఘర్ (సోలార్) కోసం 66,979 దర ఖాస్తులు రిజిస్టర్ అయ్యాయని వాటిలో 2,165మంది వినియోగదారులకు ఇన్‌స్టాల్ చేశామన్నారు. ఆయనతో పాటు డిఇఇ వెంకటేశ్వర రెడ్డి, ఎఇ ఎస్ గాంధీ బాబు ఉన్నారు.

విద్యుత్ ప్రభలకు అనుమతి అవసరం

ప్రజాశక్తి - దుర్గి

ఎలక్ట్రికల్ ప్రభలకు ప్రభుత్వ అనుమతి అవసరం అని గుర జాల డియస్‌పి. జగదీశ్ అన్నారు శ్రీపోతు లూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కల్యాణ (తిరునాళ్ల) మహోత్సవాన్ని 9వ తేదీన ఆదివారం ముటుకూరు గ్రామంలో భక్తి శ్రద్దలతో చేసేందుకు గ్రామ పెద్దలు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్న తరుణంలో గురజాల డియస్‌పి. జగదీశ్ శుక్రవారం ఆగ్రామాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. డియస్‌పి గ్రామ పెద్దలతో పంచాయతీ కార్యాలయంలో గ్రామసర్పంచ్, దొండపాటి చెన్నయ్య అధ్యక్ష తన సమావేశం నిర్వహించారు. డియస్‌పి మాట్లాడుతూ గ్రామస్తూలందరూ పార్టీలకతీతంగా ఐక్యమత్యంతో శ్రీపోతులూరి వీరబ్రంహేంద్ర స్వామివారి కళ్యాణ (తిరునాళ్ల) మహోత్సవంను భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని సూచించారు. ఎలక్ట్రికల్ ప్రభలు కట్టే నిర్వాహకులు ప్రభుత్వ అనుమతిపొందాలన్నారు. ప్రభలపై పార్టీలకు సంబంధించిన జెండాలుగాని, డ్యాన్సులు నిషేధం. కేవలం భక్తి గీతాలుమాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. గ్రామపెద్దలు, గ్రామస్తులు పోలీస్‌లకు సహకరించాలని కోరారు. సమావేశం లో ఎస్సై సుధీర్ కుమార్ యంపిపి సునీత సాయిశంకర్, లింగా బ్రహ్మయ్య, లింగా రమేష్, తోటకూర శ్రీనివాసరావు, సీతా రామయ్య, యంపిటిసి, గ్రామ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది గ్రామపెద్దలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

సాగర్‌మాత తిరునాళ్లకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల ఆర్‌టిసి డిపో నుండి సాగర్‌మాత తిరునాళ్ళ సందర్భంగా నాగార్జునసాగర్ విజయపురిసౌత్‌కు ప్రత్యేక బస్సులను నడుపుతన్నట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలిపారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఆయన విలేఖలతో మాట్లాడుతూ విజయపురిసౌత్‌లో జరిగే సాగర్‌మాత తిరునాళ్ళ ఈ నెల 7,8,9 తేదిల్లో జరుగుతుందన్నారు. తిరుణాలకు ఆంధ్ర, తెలంగాణా నుండి లక్షల మంది భక్తులు హాజరు ఆవుతారన్నారు. మాచర్ల నుండి శుక్రవరం నుండి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. రైలుకు వచ్చే భక్తుల కోసం రైల్వే స్టేషన్ వద్ద నుండి బయలుదేరే విధంగా బస్సులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రస్తుతం ఏడు ప్రత్యేక బస్సులు తిరుగుతున్నట్లు తెలిపారు. భక్తుల అవసరాన్ని బట్టి ప్రత్యేక బస్సులు పెంచనున్నట్లు తెలి పారు. ప్రైవేట్ వాహనాల ఎక్కి ఇబ్బం ది పడవద్దని తెలిపారు. సాగర్‌మాత ఆల యం వరకు వెళ్ళే ఆర్‌టిసి బస్సుల సేవలను భక్తులు సద్వినియోగం చేసు కోవాలన్నారు.

గణపవరంలో రేపటి నుండి ఎడ్ల పందేలు

ప్రజాశక్తి - రాజుపాలెం: మండలంలోని గణపవరంలో శ్రీ ప్రసన్నజానేయ స్వామి 96 వ జయంతి సందర్భంగా ఆదివారం నుండి 12 వ తేదీ వరకు కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ తెలిసింది. ఇందులో భాగంగా ఐదు రోజుల పాటు ప్రతిరోజూ ఎండ్ల పందేలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

మెగా చెక్ ఆవిష్కరిస్తున్న ఎంపి లావు శ్రీకష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

మెగాలోన్ మేళా ... లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని ఎస్‌వి గ్రాండ్‌లో శుక్రవారం యూనియన్ బ్యాంక్ అనుబంధ సంస్థలు నిర్వహించిన బ్యాంకింగ్ లోన్స్ మెగా ఎంఎస్ఎంఇ లోన్ ఔట్రీచ్ నిర్వహించిన మెగా లోన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపి లావు శ్రీకష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, యూనియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ మాధవి హాజరయ్యారు. ఈ లోన్ మేళాలో డ్వాక్రా, మెప్మా గ్రూపు మహిళలకి, వివిధరంగాల్లోని పరిశ్రమలకు లోన్‌లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా లోన్ మంజూరు అయిన వారికి ఎంపి, ఎమ్మెల్యేలు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అనుబంధ సంస్థల అధికారులు, ఖాతాదారులు, వివిధ రకాల పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

డిఎస్‌సి పరీక్షలకు ఉచిత శిక్షణ

జిల్లా అధికారి బి.శివనాగేశ్వరరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డి ఎస్ సి - 2025 రిక్రూట్ మెంట్ పరీక్షలకు అర్హులైన పల్నాడు జిల్లాకు చెందిన బిసి , ఇబిసి కులాలకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమం సాధికారత జిల్లా అధికారి బి.శివ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ ఉచిత శిక్షణకి టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు మాత్రమే అర్హులని, టిటిసి మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసిన వారికి ఉచిత ఆన్లైన్ శిక్షణ ఇస్తారన్నారు. అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు 10 వ తరగతి, టిటిసి మార్కుల లిస్ట్, టెట్ మార్కుల లిస్టు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రం (కుటుంబ వార్షిక ఆదాయ ధ్రువీకరణ' రూ లక్ష లోపు), ఆధార్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు జతపరిచి అభ్యర్థులు ఈనెల 10వ తేది సాయంత్రం 5 గంటలలోగా పల్నాడు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ - సాధికారిత అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెం. 9441630075ను సంప్రదించాలని కోరారు.

అన్నదానం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

దాతల సహకారంతో నిత్యాన్నదానం కొనసాగిస్తా

ప్రజాశక్తి - మాచర్ల

నిరుపేదలకు, అనాథలకు, యాచకులకు ప్రతి రోజు మూడు పూటల అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో కోనసాగిస్తున్నట్లు రామక్రిష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి స్పష్టం చేశారు. రోజు బస్టాండ్, రైల్వేస్టేషన్, దేవాలయాల వద్ద ఉండే ఆనాథలకు, యాచకులకు, నిరుపేదలకు వారి వద్దకే వెళ్ళి మెట్టు గోవిందరెడ్డి అన్నదానాన్ని అనేక సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నారు. ఇందుకు దాతల సహకారం, ప్రోత్సహం ఉందన్నారు. తాను భవిష్యత్‌లో కూడ అన్నదాన కార్యక్రమాన్ని కోనసాగిస్తానని వివరించారు. దాతలు తమ సహకారాన్ని అందించాలని కోరారు.

ఎఎస్ఎన్ ఫార్మసీలో వేడుకలు

ప్రజాశక్తి-తెనాలి: స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో బి ఫార్మసీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే, సీనియర్స్కు ఫేర్ వెల్‌డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె వెంకటరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మలేషియాకు చెందిన క్వెస్ట్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ హెచ్ఓడి డాక్టర్ విజయ్ కొత్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఫార్మసీ ఇంఛార్జి కె.కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-తెనాలి: చెందిన పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె పురుషోత్తమరావు వెల్లడించారు. స్థానిక ముత్తింశెట్టివారిపాలెంలోని సొసైటీ కార్యాలయంలో నిర్వహించే శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని చెప్పారు. శిబిరంలో ముఖ్య అతిథులుగా కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం, తెనాలి జిజిహెచ్ సీనియర్ ఆర్థోసర్జన్ డాక్టర్ జె హనుమంతరావు పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఎసి వినియోగదారులకు సదావకాశం

ప్రజాశక్తి-దుగ్గిరాల: వేసవి కలంలో ఏసీ ఉపయోగించి ఎక్కువ విద్యుత్తును వినియోగించే వారి కోసం ఆ శాఖ సదావకాశాన్ని కల్పిస్తున్నట్లు ఏఈ చిలువూరు వసంతరావు తెలిపారు. విద్యుత్ బిల్లులో 0.26, 0.38, 0.56 తక్కువ లోడ్ కలిగి ఉన్నవారు లోడ్‌ను 1 కేడబ్ల్యూ పెంచుకోవడానికి, అదే విధంగా ఏసీ కలిగే ఉన్నవారు 2 కేడబ్ల్యూలకు పెంచుకోవడానికి వినియోగదారులకు ఈ నెల 31వ తేదీలోపు 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. 2250 రూపాయలకు 1250 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని ఆయన తెలిపారు.

94 రోజుకు దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి: తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 94వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఏ విజయశ్రీ, రమాదేవి, టి దుర్గా భవాని, ఈ.చారమ్మ కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కె.ఆదినారాయణ, సూర్య ప్రకాష్, ఆశీర్వాదం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చిత్తశుద్ధితో 300 కార్మిక కుటుంబాలతో ముడిపడి ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ కష్టార్జితంతో ఇప్పటిదాకా ఎసిసి భూములు కాపాడిన తమకు న్యాయంగా రావలసిన వాటా ఇవ్వడం సముచితంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వై యోహోషువ, ఎం గురవయ్య, బి దానయ్య, ఎస్.కె కాశీం, ఎస్.కె బాషా, వై సాంబశివరావు, ఎండి ఇస్మాయిల్, కె హగ్గయ్య, టి నాగేశ్వరరావు, ఎస్.కె ఇమాంబి, యు కాశమ్మ, వి రిబ్కా, డి రమణ, లక్ష్మి, మల్లేశ్వరి, రమణ, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విఐటిలో క్రీడలు, సాంస్కృతికోత్సవం

ప్రజాశక్తి-తుళ్లూరు: విఐటి విశ్వవిద్యాలయంలో విటోపియా-2025 వార్షిక క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు శుక్రవారం మొదటిరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా సంగీత, నృత్య విభాగాలలో పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని, అవి విద్యార్థుల మానసిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. విఐటి వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాథన్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ కోటారెడ్డి మాట్లాడారు. సాయంత్రం జరిగిన సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విఐటి రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

ముదిగంటి, డాక్టర్ కృష్ణస్వామి (విటోపియా కన్వీనర్), డాక్టర్ ఖాదీర్ పాషా (స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్) తదితరులు పాల్గొన్నారు.

15న శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

- హాజరుకానున్న సిఎం చంద్రబాబు
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పి

ప్రజాశక్తి-తుళ్లూరు

తుళ్లూరుకు సమీపంలోని వెంకటపాలెంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 15న శ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరగనుంది. ఈ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్, సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు, టీటీడీ ఈవో శ్యామలరావు తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. క్యూలైన్లు, బారికేడ్లు, కుర్చీల ఏర్పాటు, తాగునీరు, అన్నప్రసాదాల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోనున్నారు.

ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ..

ఎల్ఈడి స్క్రీన్లు, దూరంగా ఉన్న భక్తులు వీక్షించే వీలుగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నారు.

'చలో పిఠాపురం'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మంగళగిరి: రాష్ట్రం కోసం పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేదని ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో 'హలో మంగళగిరి చలో పిఠాపురం' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుంటే అధికారం ఉన్నా లేకపోయినా ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలే ముఖ్యంగా భావించి పనిచేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కోటేష్ బాబు, నాయకులు మునగపాటి వెంకట మారుతిరావు, తిరుమలశెట్టి కొండలరావు, ఎస్ నాగేశ్వరరావు, సిహెచ్ అవినాష్, బి కోమలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి: ఈ నెల 14వ తేదీ కాకినాడ జిల్లాలోని పిఠాపురంలో జరుగుతున్న జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల నాయకులు అంబటి తిరుపతిరావు, చవాకుల కోటేష్‌బాబు, జొన్న రాజేష్ కోరారు. శుక్రవారం రాత్రి తాడేపల్లి పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ సభకు సంబంధించి పోస్టర్ను ఆవిష్కరించారు.

12న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కొల్లిపర: ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు తమ డిమాండ్ల సాధనకై ఈ నెల 12వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొలక శివసాంబిరెడ్డి కోరారు. శుక్రవారం కొలిపర మండలం అత్తోట గ్రామంలో జరిగే ఉపాధి హామీ పని వద్ద ఉపాధి కూలీలతో మాట్లాడారు. వేసవి

అలవెన్స్ ప్లే సిప్పులు, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో విజయవాడలో జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వేమారెడ్డికి సత్కారం

ప్రజాశక్తి-తాడేపల్లి: డాక్టర్ వైఎస్సార్, కెవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కళ్లం రాజశేఖర్‌రెడ్డి కేంద్ర టెలి కమ్యూనికేషన్ అడ్వైజరీ కమిటి మెంబర్‌గా నియమితులైన సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జి వేమారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు బందాపు రుక్మాంగరెడ్డి, మంగళగిరి నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి భీమిరెడ్డి శరణ్‌కుమార్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, గాంధీ, ఉయ్యూరు రామిరెడ్డి, మేకా అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతక్కి రచనలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-తెనాలిరూరల్: నూతక్కి అబ్రహం రచించిన కావ్యాలు, రచనలు ఎనలేని పేరు ప్రఖ్యాతలు గడించాయని తహశీల్దార్ గోపాలకృష్ణ, డిఎస్పీ జనార్ధనరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపేట పెన్షనర్స్ భవనంలో మధురకవి నూతక్కి అబ్రహం 102వ జయంతి సభలో తహశీల్దార్ గోపాలకష్ణ, డిఎస్పి జనార్ధనరావు ముఖ్యఅతిథిగాలుగా పాల్గున్నారు. పాత్రికేయులు ఉన్నం భూషణం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతక్కి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ అవార్డులు అందుకున్న అబ్రహం కుమారుడు పూర్ణప్రజ్ఞాచారిని

తహశీల్దార్, డిఎస్పి లు దుశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నం ధర్మారావు మాదిగ, మాస్ రాష్ట్ర కన్వీనర్ కూచిపూడి మోహన్ మాదిగ, న్యాయవాది సుద్దపల్లి మురళీధర్, డెస్క్ నిర్వాహకులు యడ్లపల్లి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్: కాలులో నరాల బలహీనతతో బాధపడుతున్న వడ్డేశ్వరం గ్రామానికి చెందిన బచ్చుల బాలరాజుకు శుక్రవారం టిడిపి నాయకులు లక్ష రూపాయల సీఎం సహాయ నిధి నుండి ఎల్ఓసి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా బచ్చుల బాలరాజు టిడిపి నాయకులకు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి వడ్డేశ్వరం అధ్యక్షులు ఈపూరి బాబు, సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు, షేక్ నాగూర్‌వలి, వంగూరి బీముడు, వడ్డేశ్వరం బాబురావు, షేక్ జానీ, చిలక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్ సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి: మహిళా సాధికారతకు డీ 3 సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో టైలరింగ్, కుకింగ్, ఫస్ట్ ఎయిడ్ కోర్సులు ఉచితంగా అందిస్తున్నట్లు సొసైటీ నిర్వాహకులు డాక్టర్ డి శారద చెప్పారు. రూరల్ గ్రామం బుర్రిపాలెం ఎస్ భవన్లో మహిళ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టైలరింగ్ కోర్స్ పూర్తి చేసిన మహిళలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహిళా కమిషన్ మాజీ చైర్పర్సన్ నన్నపనేని రాజకుమారి చేతులమీదుగా సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, ఎంపీడీవో దీప్తి, రోటరీ క్లబ్ ప్రతినిధి జి వెంకటరత్నం, సూర్య ప్రకాష్‌రావు, హృదయరాజు, డిఎస్ శాస్త్రి పాల్గొన్నారు.

పీజీ ఎంట్రన్స్ టెస్ట్ రద్దు కోరుతూ ధర్నా

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్: ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మకూరు పరిధిలోని ఉన్నత విద్యామండలి కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ రద్దు చేస్తామని, జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు మస్తాన్, నాగభూషణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్, కార్యవర్గ సభ్యులు యశ్వంత్ శివ, సాదిక్ బాబు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అధ్యక్షులు నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడూరు దంపతుల విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-మంగళగిరి: కమ్యూనిస్టు పార్టీలోనే పని చేయడం గొప్పగా భావించి నాటి నుంచి కడదాకా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన మహోన్నత వ్యక్తి కోడూరు సాంబశివరావు అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు కొనియాడారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని మైలార్ నగర్‌లో సిపిఐ సీనియర్ నాయకులు కోడూరు సాంబశివరావు మొదటి వర్ధంతి సందర్భంగా కోడూరు సాంబశివరావు రాజేశ్వరి దంపతుల విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. ద్వారకా నగర్ వద్ద ఏర్పాటు చేసిన సిపిఐ స్థూపాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. సిపిఐ జెండాను సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ఆవిష్కరించారు. ఈ సభకు సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో నాగేశ్వరరావు మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలో ఇళ్లస్థలాలు ఇప్పించడంలో సాంబశివరావు ముఖ్య పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వర రావు, పట్టణ మాజీ కార్యదర్శి పత్తే వరపు వెంకట శివప్రసాద్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, టిడిపి గుంటూరు జిల్లా పార్లమెంట్ కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం అంటే మహిళలు వేడుకలు నిర్వహించుకోవటం అనే పొరపాటు అభిప్రాయం ఇటీవల కనిపిస్తోంది. మహిళలకు చిన్నచిన్న క్రీడలు నిర్వహించటం, కేకులు కోసి శుభాకాంక్షలు చెప్పటం, బహుమతులు ఇవ్వటం తదితర కార్యక్రమాలే మహిళా దినోత్సవంగా భావిస్తున్నారు. అయితే మహిళా సాధికారత కోసం జరిగిన పోరాటాలకు ఒక ప్రతీక అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సమానత్వపు హక్కుల కోసం సాగించిన పోరాటాల ఫలితంగా మార్చి 8కి ఆ ప్రత్యేకత వచ్చింది. మహిళా దినోత్సవాన్ని హక్కుల దినోత్సవంగా స్ఫూర్తి పొంది హక్కుల కోసం ఉద్యమించాలి.

సంబరం కాదు.. స్ఫూర్తి కావాలి..

- హక్కుల కోసం ఉద్యమించేందుకు సిద్ధమవ్వాలి
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

సమాజంలో మహిళలు సగభాగంగా ఉన్నారు. అన్ని రంగాలల్లో అడ్డంకులు ఎదుర్కొంటూ ముందుకు వెళుతున్న మహిళలు కొందరైతే..మరోవైపు ఇప్పటికీ వారి పట్ల వివక్షత కొనసాగుతుంది. కడపులో ఉండగానే వివక్షతను ఎదుర్కొంటున్నారు. ఇటీవల మహిళలపై దాడులు పెరుగుతున్నాయని ఐక్యరాజ్యసమితితో సహా అనేక రకాల సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లాలోనూ బాల్య వివాహాలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో బాల్య వివాహాలు అధికంగా ఉన్న జిల్లాల్లో గుంటూరు కూడా ఒకటిగా ఉంది. ఉన్నత విద్యకు వెళుతున్న వారి బాలికల సంఖ్య కూడా తక్కువగా ఉంటుంది. అత్యాచార్యాలు, గృహ హింస కూడా పెరుగుతుంది. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా నామమాత్రంగానే అమలు జరుగుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతోపాటు, స్త్రీ పురుషులు కలిసి పనిచేసే అసంఘటిత రంగంలోనూ ఈ కమిటీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. కానీ పూర్తి స్థాయిలో అమలు కావట్లేదు. ముఖ్యంగా గర్భిణీస్త్రీలలో పౌష్టికాహార లోపం వల్ల రక్తహీనత సమస్యలు ఎదుర్కొంటున్న వారి గణణీయంగా ఉంది. ఫలితంగా మాతృమరణాలు సంభిస్తున్నాయి. జిల్లాలో వ్యవసాయ రంగంలో 60 శాతంపైగా మహిళలే ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. స్పిన్నింగ్, జిన్నింగ్, కారం మిల్లులు, వివిధ రకాల పారిశ్రమల్లోనూ మహిళల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కానీ కనీస వేతనాలు గానీ, పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు అమలు కావట్లేదు. పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల కనీస వేతనాలు పొందలేని కార్మికుల కుటుంబాల్లో కుటుంబ పోషణ భారం కూడా మహిళలపై పడుతుంది. మద్యం ప్రభావంతో కుటుంబ భారం మహిళలపై పడుతుంది. గతం కంటే వినియోగం పెరిగింది. జిల్లాలో బెల్టుషాపులు పెరగటంతో ఎక్కడబడితే అక్కడ, ఎప్పుడుబడితే అప్పుడు అందుబాటులో ఉంది. ఈ క్రమంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళలు ఎదుర్కొనే సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉంది.

హక్కుల సాధనలో.. మహిళా దినోత్సవం

ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక సమాజంలో కార్మిక ఉద్యమం నుండి మహిళా దినోత్సవానికి పునాది పడింది. 1908లో ఓటు హక్కు కల్పించాలని, వేతనాలు పెంచాలని, పనిగంటలు తగ్గించాలని న్యూయార్క్ నగరంలో వేలాది మంది మహిళలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈనేపథ్యంలో అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. ఆ తర్వాత 1910లో కోపెన్‌హెగ్‌లో జరిగిన ప్రపంచ వర్కింగ్ ఉమెన్స్ సదస్సులో క్లారా జట్కిన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను సదస్సుకు హాజరైన 17 దేశాల ప్రతినిధులు ఆమోదించారు. ఆ తర్వాత కొన్ని ఆదేశాల్లో అమలు చేశారు కూడా . ఆతర్వాత ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో మహిళల పోరాటాల ఫలితంగా 1975 నుండి ఐక్య రాజ్యసమితి మార్చి 8న అధికారికంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తుంది.

చట్టాలను మరింత కఠినతరం చేయాలి

ఏల్చూరి నాగలక్ష్మి, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు

తెనాలి: మహిళల సంక్షేమానికి చట్టాలు మరింత కఠిన తరంగా ఉండాలి. ప్రభుత్వాలు మారినా మహిళా చట్టాల్లో పటిష్టత లదు. మహిళలకు సమాన హక్కులే అని చెబుతున్నా ఆచరణలో అంతంత మాత్రంగానే ఉంది. కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే మహిళలు ఆరోగ్యకరంగా ఉండాలి. ఇంటా బయటా వారికి మానసిక, శారీరక వేధింపులు ఉండకూడదు. మహిళల ఆర్థిక పురోభివృద్ధికి ప్రభుత్వపరంగా సహకారం అందించాలి.

చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

దాసరి సుధారాణి శ్రీనివాసరావు, పడిమిమర్రు సర్పంచ్.

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎన్నో రంగాల్లో తమ అద్భుతమైన ప్రతిభను చాటుతున్నారు. అయినా ఎక్కడో ఒకచోట అవాంఛనీయ ఘటనలు జరగడం బాధాకరం. మహిళా రక్షణ కోసం ఎన్నో చట్టాలు వచ్చినా దౌర్జన్యాలు జరుగుతున్నాయి. చట్టాలు మరింత కఠినతరం చేసి పటిష్టంగా అమలుపరిచి మహిళా హక్కులను గౌరవించాలి.

మహిళలు రాజకీయంగానూ రాణించాలి

అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి, ఎంఎం రెడ్డి మెమోరియల్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్

ప్రస్తుత పరిస్థితులలో రాజకీయాల్లో మహిళల వెనుక వారి కుటుంబ సభ్యులు ఉంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మార్పు రావాలి. మహిళలు స్వయంగా తామే నిర్ణయాలు తీసుకొని స్వతంత్రంగా వ్యవహరించగలగాలి. ఆర్థికంగాను స్వతంత్రంగాను ఎదిగేలా చిన్ననాటి నుంచి తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. సమాజంలో మహిళల పాత్ర అన్ని రంగాలలో కీలకం. అయినప్పటికీ కొంత వివక్ష ఉండడం బాధాకరం.

కీలక రంగాల్లో మహిళలే ముందంజ

కృష్ణకుమారి, నరసరావుపేట ఎంపిడిఒ.

నేడు కీలక రంగాల్లో మహిళలే ముందున్నారు. ఆకాశంలో సగం అవకాశాలలో సగం ఇలా అన్నిటిలో సగమై సమాజంలో నిలదొక్కుకుంటున్న ఎందరో మహిళలు నేడు ఆదర్శంగా నిలుస్తున్నారు. నేడు మహిళలు ప్రతినిత్యం అటు ఇంట్లో, ఇటు బయట అనేక విధులు నిర్వహిస్తున్నారు. మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించకపోవడంతో శారీరక రుగ్మతలు తలెత్తుతున్నాయి. మహిళల అభివృద్ధికి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సహకరించాలి.

స్త్రీ శక్తిని గౌరవిద్దాం

పింగళి భాగ్యలక్ష్మి, రచయిత

మహిళలు అన్ని రంగాల్లో తమ అభివృద్ధిని, ఆధిపత్యాన్ని చాటుకుంటున్నప్పటికీ సమాజంలో వారిపై చిన్న చూపు, అరాచకాలు, అఘాయిత్యాలు నేటికీ జరుగుతుండటం విచారకరం. ప్రతిరోజు ప్రతి మహిళలో తల్లిని చెల్లిని చూడగలగాలి. సృష్టికి మూలం స్త్రీ అని, ఆ స్త్రీమూర్తే తల్లిగా లాలిస్తుంది, భార్యగా ప్రేమిస్తుంది, తోబుట్టుగా అభిమానాన్ని ఇస్తుంది. నాయకురాలై పరిపాలిస్తుంది.అటువంటి మహిళ ఆత్మవిశ్వాసమే అసలైన ఆభరణంగా ధరించి అవరోధాలను అధిగమించి తన కాళ్ల మీద తాను నిలబడితే ప్రతి మహిళ విజేతే. ప్రతి మహిళా శక్తి స్వరూపిణి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తిని గౌరవిద్దామని ప్రతినబూనుదాం.

మరో సారా వ్యతిరేక ఉద్యమానికి సిద్ధం కావాలి

జి.రజిని, ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి

సమాజంలో అనేక రకాల అణచివేతలకు గురై, సాంప్రదాయాలు, మూఢవిశ్వాసాలను అధిగమించి ఇది ఆడవాళ్ల పనికాదు అన్న ప్రతి రంగంలోనూ తమేంటో నిరూపించుకుంటున్నారు. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి మహిళలను వంటింటికే పరిమితం చేసే విధంగా మూఢ విశ్వాసాల పేరుతో చాపకింద నీరులా కృషి చేస్తుంది. మహిళల రక్షణ చట్టాలు ఉన్నా వాటి అమలును ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తుంది. గతం కంటే మద్యం విక్రయాలు పెరిగాయి. దీనికి వ్యతిరేకంగా మహిళలు మరో సారా ఉద్యమానికి సిద్ధం కావాలి. పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను, హక్కులను కాపాడుకోవాలి. మహిళల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలి.

అన్ని రంగాల్లో దీటుగా రాణిస్తున్నారు

డాక్టర్ మైలవరపు లలితకుమారి

నేటి సమాజంలో మహిళలు రాజకీయ, సామాజిక, క్రీడా, వ్యాపార రంగాలలో సమర్ధవంతంగా తన బాధ్యతలను నెరవేరుస్తున్నారు. పలు అంతర్జాతీయ సంస్థలకు కూడా నాయకత్వం వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 18 దేశాలలో నిర్వహించిన సర్వేలో పురుషులకు దీటుగా మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారు. దానికి కారణం అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం ఆమెకు ఉండటమే. ఎన్ని ఆటంకాలు, కష్టాలు ఎదురైనా సహనంతో ఎదుర్కొని నిలబడుతూ ముందుకు సాగుతుంది. అనాది కాలంలో మాతస్వామ్య వ్యవస్థ ఉండేది. కాల క్రమంలో మహిళలు అణచివేతకు గురైంది. వంటింటికే పరిమితం చేశారు. సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న లింగ వివక్షతను రూపు మాపాల్సిన అవసరం ఉంది.

మహిళలపై దాడులు పెరుగుతున్నాయి

కె.పద్మ, ఐద్వా గుంటూరు జిల్లా అధ్యక్షులు

మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి. పని ప్రదేశాల్లో వేధింపులు, పిల్లలపైనా దాడులు జరుగుతున్నాయి. మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నా సత్వర న్యాయం జరగకపోవటం భయం ఉండట్లేదు. ఆచరణలో లింగ సమానత్వం సాధించే ప్రయత్నం జరగట్లేదు. 2020-22 నుండి 50 శాతం మహిళలపై దాడులు పెరిగాయని ఐక్య రాజ్యసమితి కూడా చెప్పింది. గృహ హింస చట్టం వచ్చి 20 ఏళు అవుతుంది. చట్టం ఇస్తున్న ఫలితాలపై కనీస సమీక్ష కూడా జరగట్లేదు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, అసంఘటిత రంగా కార్మికులు పనిచేస్తున్న సంస్థల్లోనూ మహిళా వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని ఉన్నా నామమాత్రంగానే అమలు జరుగుతుంది. ఇప్పటికైనా ఉన్న చట్టాలను సమీక్షించి పటిష్టంగా అమలయ్యేలా చూడాలి. దాడులను అరికట్టడానికి చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఉంది.

హిందూ కళాశాలలో ముగిసిన టెక్‌ఫెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఇంజినీరింగ్ కాలేజిలో రెండ్రోజుల పాటు నిర్వహించిన టెక్నికల్ ఫెస్ట్ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నం సుబ్బారావు మాట్లాడుతూ నేటి ప్రపంచం సాంకేతికత, ఆవిష్కరణల ద్వారా కృత్రిమ మేధస్సు నుండి ఆటోమేషన్ వరకు, ఐఓటీ నుండి రోబోటిక్స్ వరకు, వేగవంతంగా పురోగతి చెందుతుందని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ వజ్రాల నర్సిరెడ్డి మాట్లాడుతూ కొత్త ఆలోచనలను అన్వేషించి, వినూత్న పరిష్కారాలతో ముందుకు రావడం ద్వారా వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించే అవకాశం ఉందని అన్నారు. భవిష్యత్తు ఆవిష్కరణలు చేయడానికి ధైర్యం చేసే వారిదే అని, విద్యార్థులు ఆదిశగా అడుగులు వేయాలని తెలిపారు.

అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెస్ట్ కన్వీనర్ సూదా కష్ణార్జునరావు, ప్రొఫెసర్ డాక్టర్ కె.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఇ క్లస్టర్లకు భూములు గుర్తించాలి

ప్రజాశక్తి-గుంటూరు

పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ డెవలప్మెంట్ కార్యక్రమంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుకలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్ఎస్ఎంఈ క్లస్టర్లు ఏర్పాటుకు అనుకూలమైన భూములను పరిశ్రమల శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ వెంటనే గుర్తించాలన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో గోల్డ్‌స్మిత్, హ్యాండ్లూమ్ క్లస్టర్ల ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు. పీఎం విశ్వకర్మ యోజన పెండింగ్ దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలన్నారు. పిఎంఈజీపీకి పథకంలో ఎంఎస్ఎంఈలకు మంజూరు చేసిన రుణాలు వెంటనే అందించి యూనిట్లు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 49 ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ, రీయింబర్స్మెంట్ ఆఫ్ ఇంట్రస్ట్ సబ్సిడీ, రీయింబర్స్మెంట్ ఆఫ్ పవర్ కాస్ట్ సబ్సిడీకి సంబంధించి రూ.2,12,79,045 మంజూరు చేస్తూ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆమోదించారు.